
తెలుగుదేశం పార్టీ చరిత్రలోనే నిరుద్యోగ యువతకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇచ్చింది. టీడీపీ హయాంలో 13 డీఎస్సీలు నిర్వహించి 1,96,000 పోస్టులు భర్తీ చేసిన ఘనత సీఎం చంద్రబాబుదే. మంత్రి నారా లోకేష్ హామీ మేరకు 16 వేల పోస్టుల భర్తీ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టారు.

ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ



గురువారం 04.06.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 34 సంచిక - 43 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00





# ఆరోగ్యాంధ్రకు 'సంజీవని'.. ఇంటింటికీ వైద్య సేవలు

## హెల్తీ సిటిజన్స్‌తోనే వెల్తీ నేషన్ నిర్మాణం



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** హెల్తీ సిటిజన్సే.. వెల్తీ నేషన్ నిర్మించగలరని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అందుకే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధనలో ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇచ్చామని సీఎం తెలిపారు. బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుంటూరు జిల్లాలో పర్యటించారు. లలితా పీవీఎస్ హాస్పటల్‌ను ప్రారంభించి, పరిశీలించారు. 600 పడకలతో అత్యాధునిక టెక్నాలజీతో నిర్మించిన లలితా ఆసుపత్రి యాజమాన్యాన్ని అభినందించారు. మొత్తంగా 32 విభాగాలకు సంబంధించి ఒకేచోట వైద్య సేవలు అందించేలా ఆస్పత్రిని నిర్మించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. లలిత ఆస్పత్రి ద్వారా పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన సేవలు అందాలని సీఎం ఆకాంక్షించారు. ఆస్పత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ సహా పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... 'ఆరోగ్యానికి మించిన ఆస్తి ఉండదు. సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నవారే నిజమైన ధనవంతులు. వేల కోట్ల రూపాయలున్నా, భవంతులు ఉన్నా, ఆరోగ్యం లేకపోతే ఉపయోగం లేదు. ప్రభుత్వం త్వరలో సంజీవని ప్రాజెక్టును రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనుంది. ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టును చిత్తూరు జిల్లాలో అమలు చేస్తున్నాం. ఇది కంప్లీట్ హెల్త్ కేర్ ప్రోగ్రాం. ప్రతీ ఒక్కరికి డిజిటల్ హెల్త్ రికార్డులు తీసుకొస్తున్నాం. అత్యుత్తమ వైద్య విధానాలను ప్రజల ఇళ్ల దగ్గరకే అందుబాటులోకి తెచ్చేలా సంజీవని పని చేస్తుంది. ప్రిడెక్టివ్, ప్రెవెంటివ్, క్యూరేటివ్ విధానాన్ని అమలు చేస్తున్నాం. 42 రకాల వైద్య పరీక్షలు ఇంటి దగ్గరే చేస్తాం. ఏ మందులు వేసుకోవాలి, ఎప్పుడు ఆసుపత్రులకు రావాలనే అంశాలను కూడా సంజీవని ద్వారా ప్రజలకు గైడ్ చేస్తాం. త్వరలో యూనివర్సిల్ హెల్త్ పాలసీ తీసుకొస్తున్నాం. ఒకొక్కరికి రూ. 2.50 లక్షల విలువైన వైద్యం ఉచితంగా అందిస్తాం.' అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**ఆసుపత్రులకు వెళ్లే పరిస్థితి రాకూడదు :** 'తినే తిండి, మన పరిసరాలు, మన ఆలోచనా విధానం చాలా ముఖ్యం. ప్రభుత్వం ఎన్ని వైద్య సేవలు అందించినా, ఆసుపత్రులు కట్టినా ప్రజలు సరైన ఆహార నియమాలు పాటించాలి. అప్పుడే అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కావు. మంచి అలవాట్లు, ఆహారం, వ్యాయామం ఆరోగ్యానికి పనికొస్తాయి. ఫుడ్ మెడిసిన్... కిచెన్ ఫార్మసీ. మనం తినే ఆహారమే మనల్ని రక్షిస్తుంది. ఒకప్పుడు కావాల్సిన పంటలను ఎరువులు లేకుండా పండించారు. కానీ ఈ రోజు మొత్తం యూరియా వాడుతున్న ఆహారం తీసుకుంటున్నాం. ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. తెలిసీ తెలియక ఎక్కువగా క్రిమి సంహారక మందులు వినియోగిస్తున్నారు. గత ప్రభుత్వంలో నాసిరకం మద్యం కారణంగా చాలా మందికి ఆరోగ్య సమస్యలు వచ్చాయి. ప్రజల జీవితాలతో చెలగాటమాడారు.' అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**రాష్ట్రంలో అత్యుత్తమ ఆరోగ్య సేవలు అందిస్తాం :** 'హైదరాబాద్‌లో ఒకప్పుడు నిమ్స్, ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులతో పాటు ఇతర చిన్న ఆసుపత్రులు మాత్రమే ఉండేవి. హైదరాబాద్‌లో మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు... నాడు హెల్త్ టూరిజాన్ని ప్రమోట్ చేశాం. దేశంలో ఎక్కడి నుంచైనా ఇప్పుడు హైదరాబాద్ వచ్చి ట్రీట్మెంట్ చేయించుకునే పరిస్థితి నెలకొంది.

2 లో

- ఇంటి దగ్గరకే అత్యుత్తమ వైద్య సేవలు అందించేలా 'సంజీవని'
- కార్పోరేట్ ఆసుపత్రుల్లో యోగా శిక్షణకు ప్రత్యేక సెల్
- యూరియా వాడకం తగ్గితే మెరుగ్గా ప్రజారోగ్యం

## ఏపీ టూరిజం జైత్రయాత్ర



- 'బెస్ట్ టూరిజం ప్రమోషన్ స్టేట్' అవార్డు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** "ఆంధ్రప్రదేశ్ అనేది కేవలం ఒక పర్యాటక ప్రాంతం మాత్రమే కాదు.. అదొక మరపురాని అనుభూతి. ఇక్కడ ప్రతి ప్రయాణమూ ఒక కథను చెబుతుంది, ప్రతి సందర్శకుడూ అందులో ఒక భాగమవుతారు" అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వ్యాఖ్యానించారు. బుధవారం కేరళం రాజధాని తిరువనంతపురంలో జరుగుతున్న దక్షిణ భారతదేశపు ప్రతిష్టాత్మక బిజినెస్-టు-బిజినెస్, బిజినెస్-టు-కన్స్యూమర్ పర్యాటక వేదిక 'గ్లోబల్ ట్రావెల్ మార్కెట్ 2026' సదస్సు ప్రారంభోత్సవ వేడుకలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొని కీలక ప్రసంగం చేశారు. మిగతా 3లో...

## టూరిజం హబ్‌గా పోలవరం ప్రాజెక్ట్



- స్పిల్ వే కు దిగువన బ్రిడ్జి నిర్మాణానికి షెడ్యూల్.
- ఏలూరు, కొవ్వూరు, రాజమండ్రిలకు కలుపుతూ హైవే కనెక్టివిటీ
- గోదావరి పుష్కరాల నాటికి పనులు పూర్తి చేయాలి.
- అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు, డిజైనర్స్ తో సమీక్ష
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

3 లో

## కర్ణాటక కొత్త ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం



మిగతా 3లో...

# ఏపీకి టెక్నాలజీ, పెట్టుబడుల లక్ష్యం

- మాస్కో అడ్వాన్స్‌డ్ ట్రాన్స్ పోర్ట్ సెంటర్‌ను సందర్శించిన మంత్రి లోకేష్
- మంత్రి లోకేష్ బృందానికి మాస్కో రవాణా శాఖ ఉన్నతాధికారుల ఘనస్వాగతం
- ఇటువంటి వ్యవస్థలు భారత్ లో రావాల్సి ఉందన్న మంత్రి నారా లోకేష్ 2 లో..



## ఏపీకి సెమీకండక్టర్ దిగ్గజాల ఆహ్వానం

- రష్యా టెక్ దిగ్గజాలతో లోకేశ్ భేటీ
- సెమీకండక్టర్, రోబోటిక్స్ రంగాల్లో ఏపీకి భారీ అవకాశాలు
- విశాఖ, నెల్లూరు, శ్రీసిటీలో హైటెక్ యూనిట్ల ఏర్పాటుకు లోకేశ్ ప్రతిపాదన 2 లో..



## తూర్పు తీరంలో కెమికల్ హబ్‌గా ఏపీ

- రస్ కెమ్ గ్రూప్‌తో మంత్రి లోకేశ్ పెట్టుబడి మంతనాలు
- విశాఖ-కాకినాడలో ప్రాసెసింగ్ ప్లాంట్లు, లాజిస్టిక్స్ హబ్‌లకు లోకేశ్ ప్రతిపాదన 2 లో..



## పేదల వైద్య సేవల్లో రాజీ లేదు



- పేదల ఆరోగ్యమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
- వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం
- మంత్రి సత్య కుమార్ యాదవ్

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :** పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణ విషయంలో కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. గుంటూరులో నూతనంగా నిర్మించిన లలిత హాస్పిటల్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఈ సందర్భంగా మాట్లాడారు.

వైద్యం కేవలం వృత్తిగా కాకుండా సేవా భావంతో, మానవతా దృక్పథంతో అందించాలని వైద్యులకు సూచించారు. హృదయ సంబంధిత వ్యాధులతో ఏటా పెద్ద సంఖ్యలో ప్రజలు మృత్యువాత పడుతున్న నేపథ్యంలో, ఖరీదైన ఆధునిక వైద్య పరికరాలను లలిత హాస్పిటల్స్‌లో అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు.

కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యమే ధ్యేయంగా వినూత్న విధానాలతో ముందుకు సాగుతోందని మంత్రి పేర్కొన్నారు. దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణ, ప్రజల ఆహారపు అలవాట్లలో మార్పు, మిగతా 2లో...

## కులదూషణలకు చరమగీతం పాడాలి: పవన్



**హైదరాబాద్ (జర్నలిస్ట్ ఫైల్) :** భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడేందుకు ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు వంటి మహానుభావులను కుల చట్రాల్లో బంధించటం బాధాకరమని డిప్యూటీ సీఎం, జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ అన్నారు. తెలంగాణలో ఇప్పటికీ ៖తెలంగాణ៖ అనే భావోద్వేగం ఉందని మన రాష్ట్రంలో మాత్రం ఇంకా కులం పరిధిలోనే ఉండిపోయామని తన ఆవేదనను వెలిబుచ్చారు.

అమరావతిలోని పొట్టి శ్రీరాములు స్మృతివనం సందర్శించి ఆయన విగ్రహానికి పవన్ కల్యాణ్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తమ పార్టీ తరపున కులాలకు అతీతంగా మాట్లాడేందుకు సేనాగళం పేరుతో కమిటి ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఏ కులం వారిని అదే కులం వారితో విమర్శించే విధానం పోవాలని వివరించారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడి కులం వెనక దాక్కునే సంస్కృతి వద్దని పవన్ అన్నారు. ఇకపై ఏ అంశాన్నయినా పార్టీ విధానంగానే మా నాయకులు ఎదుర్కొంటారని తెలిపారు. నిరుద్యోగం, అభివృద్ధి గురించి పట్టించుకోకుండా కులాల కుంపట్లు పెరిగాయని, ఈ వాతావరణానికి చెక్ పెట్టాలని జనసేన పార్టీ భావిస్తున్నట్లు చెప్పారు. మిగతా 2లో...


## ప్రపంచ వేదికపై ఏపీ కీర్తి పతాకం




- ఫుడ్ ప్లానెట్ ప్రైజ్-2026 సాధించిన ప్రకృతి వ్యవసాయం
- ప్రపంచాన్ని ఆకట్టుకున్న ఏపీ ప్రకృతి వ్యవసాయం
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

2 లో

# దిల్లీ హోటల్‌లో అగ్నికీలలు



- 21 మంది సజీవ దహనం
- మాలవీయనగర్‌లోని హోటల్‌లో ఘోర ప్రమాదం
- విదేశీయులతో సహా పలువురు మృతి, అనేక మందికి గాయాలు

**దిల్లీ(జర్నలిస్ట్ ఫైల్) :** దిల్లీలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. దక్షిణ దిల్లీలోని మాలవీయనగర్‌లోని మికాసా-ఇన్ హోటల్‌లో జరిగిన ప్రమాదంలో 21మంది సజీవ దహనమయ్యారు. అనేకమంది గాయపడ్డారు. సెల్లార్‌లో ఉన్న ముగ్గురిని కాపాడినట్లు పోలీసులు ప్రకటించారు. అగ్నిప్రమాదం జరిగినప్పుడు మికాసా-ఇన్ హోటల్‌లో విదేశీయులుసహా 40మంది వరకు ఉన్నట్లు తెలుస్తోంది.

**అసలేం జరిగింది? :** పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, బుధవారం ఉదయం 8.50గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శకటాలు, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. అయితే, ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని అధికారులు తెలిపారు. హోటల్‌లో సుమారు 25గదులు ఉండగా, - 2లో...

# ఏపీ టూరిజం జైత్రయాత్ర

(మొదటి పేజీ తరువాయి)

దేశ పర్యాటక రంగంలో ఏపీ ఒక కీలక శక్తిగా ఎదుగుతోందని కొనియాడుతూ, రాష్ట్రానికి "బెస్ట్ టూరిజం ప్రమోషన్ స్టేట్" (ఉత్తమ పర్యాటక ప్రచార రాష్ట్రం) అవార్డును ఖరారు చేశారు. జూన్ 4 కోవాలంలోని 'లీలా తిరువనంతపురం రావిజ్ హోటల్'లో జరిగే జీటీఎం అవార్డ్స్-2026 వేడుకలో దేశవిదేశాల ప్రముఖుల సమక్షంలో ఏపీకి దక్కిన "బెస్ట్ టూరిజం ప్రమోషన్ స్టేట్" మంత్రి దుర్గేష్ అందుకోనున్నారు.

ఈ సదస్సులో ప్రత్యేకంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగం ప్రస్తుతం ఒక అద్భుతమైన పరివర్తనను చూస్తోందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రం ఏకంగా 36.42 కోట్ల పర్యాటక సందర్శనలను నమోదు చేసి సరికొత్త రికార్డు సృష్టించిందని వెల్లడించారు. దేశీయ పర్యాటకంతో పాటు, అంతర్జాతీయ పర్యాటకుల సంఖ్యలో ఏకంగా 48% పైగా స్పష్టమైన వృద్ధి నమోదైందని తెలిపారు. దేశంలోనే అత్యధికంగా దేశీయ పర్యాటకులు సందర్శించే అగ్రగామి రాష్ట్రాలలో ఏపీ ఒకటిగా నిలవడం గర్వకారణమని ఆయన అన్నారు.



రాష్ట్ర పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన 'పర్యాటక విధానం 2024-29' గురించి మంత్రి కందుల దుర్గేష్ వివరించారు. ఈ విధానం ద్వారా క్యాపిటల్ సబ్సిడీలు, 100% నా+టూ రీయింబర్స్‌మెంట్ మరియు 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ విధానంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేయడం ద్వారా ఇప్పటికే సుమారు రూ. 20,000 కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో సరికొత్త హోటల్ గదులు అందుబాటులోకి రానున్నాయని స్పష్టం చేశారు.

కేవలం వచ్చి వెళ్లే 'స్టాప్‌ఓవర్ టూరిజం'(స్వల్పకాలిక బస) నుండి పర్యాటకులు ఎక్కువ రోజులు ఉండి ఇక్కడి విశేషాలను ఆస్వాదించే 'ఎక్స్‌పీరియెన్షియల్ టూరిజం' (అనుభవపూర్వక పర్యాటకం) వైపు రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఇందులో భాగంగా 7 యాంకర్ పర్యాటక హబ్‌లతో పాటు 25కు పైగా థీమాటిక్ సర్క్యూట్లను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు..2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి అత్యుత్తమ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు.

300కు పైగా ఎగ్జిబిటర్లు, 1,000 మందికి పైగా బయ్యర్లు పాల్గొన్న ఈ GTM 2026 సదస్సు, ఏపీ పర్యాటక ప్యాకేజీలను ప్రపంచానికి చాటిచెప్పేందుకు అద్భుత వేదికగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ పర్యాటక వైవిధ్యతను చూసి ప్రతినిధులు సైతం "భారతదేశపు ప్రతి అణువూ ఆంధ్రప్రదేశ్‌లోనే ఉంది" అని కొనియాడారు. తిరుపతి, శ్రీశైలం వంటి ప్రపంచ ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, భారతదేశంలోనే రెండో అతిపెద్దదైన 1,054 కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతం మరియు అందమైన బీచ్‌లు, అరకు లోయ, లంబసింగి మరియు విస్తారమైన మడ అడవులు , గండికోట, లేపాక్షి, అమరావతి వంటి చారిత్రక వారసత్వ సంపద, సాంప్రదాయక వంటకాలు, భౌగోళిక గుర్తింపు పొందిన విశిష్ట హస్తకళలు తదితర రాష్ట్రంలో అన్ని రకాల పర్యాటక అనుభూతులు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. పర్యాటక రంగం కేవలం ప్రయాణం మాత్రమే కాదని, ఇది ఉపాధిని, కళాకారుల జీవనోపాధిని పెంపొందించే ఆర్థిక చోదక శక్తి అని ప్రతినిధులు పేర్కొన్నారు. యావత్ దక్షిణ భారతదేశాన్ని గ్లోబల్ టూరిజం పవర్‌హౌస్‌గా మార్చడానికి ప్రాంతీయ సహకారం అవసరమని పిలుపునిస్తూ.. పర్యాటక రంగ పెట్టుబడిదారులు, టూర్ ఆపరేటర్లు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టి, భాగస్వాములు కావాలని మంత్రి కందుల దుర్గేష్ సాదరంగా ఆహ్వానించారు.

కార్యక్రమంలో కేరళం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి సీపీ జాన్, కేంద్ర పర్యాటక శాఖ అడిషనల్ సెక్రటరీ, డైరెక్టర్ జనరల్ సుమన్ బిల్లా, కేరళం శాసనసభ్యులు, అధికారులు, పర్యాటక శాఖ స్టేక్ హోల్డర్లు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య విద్యే లక్ష్యం



- **మంత్రి సత్యకుమార్ చొరవకు ఫలితం**
- **పిడుగురాళ్ల ప్రభుత్వ వైద్య కళాశాలలో బోధనా వైద్యుల పోస్టులన్నీ భర్తీ**

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** పిడుగురాళ్ల ప్రభుత్వ వైద్య కళాశాలను అత్యాధునిక సదుపాయాలతో, నాణ్యమైన వైద్య విద్య అందించే ప్రముఖ సంస్థగా అభివృద్ధి చేయాలన్న వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సంకల్పం సాకారం దిశగా ముందుకు సాగుతోంది. మంత్రి ప్రత్యేక దృష్టి, ఆదేశాలతో కళాశాలలో బోధనా వైద్యుల నియామక ప్రక్రియను వేగవంతం చేసి ఖాళీలను పూర్తిగా భర్తీ చేశారు.

పిడుగురాళ్ల ప్రభుత్వ వైద్య కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నిర్వహించిన వాక్-ఇన్ నియామక ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. నోటిఫికేషన్ ద్వారా ప్రకటించిన 8 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేశారు.

డీఎంఈ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన ఎంపిక ప్రక్రియకు వివిధ విభాగాలకు చెందిన 79 మంది అభ్యర్థులు హాజరయ్యారు. అనాటమీ, ఫిజియాలజీ, ఫార్మకాలజీ, మైక్రోబయాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, డీవీఎల్ విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేశారు.

వైద్య కళాశాలల అభివృద్ధిలో బోధనా సిబ్బంది పాత్ర కీలకమని గుర్తించిన మంత్రి సత్యకుమార్ యాదవ్, పిడుగురాళ్ల కళాశాలలో నిపుణులైన అధ్యాపకుల నియామకానికి ప్రాధాన్యత ఇచ్చారని అధికారులు తెలిపారు.

కళాశాలలో అవసరమైన సదుపాయాల కల్పన, బోధనా సిబ్బంది నియామకం ద్వారా విద్యార్థులకు మెరుగైన వైద్య విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. నూతనంగా నియమితులైన వైద్య అధ్యాపకులతో కళాశాలలో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడనున్నాయని తెలిపారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే భవిష్యత్ వైద్యులను తయారు చేసే కేంద్రంగా పిడుగురాళ్ల ప్రభుత్వ వైద్య కళాశాలను తీర్చిదిద్దేందుకు చర్యలు కొనసాగుతున్నాయని వైద్య శాఖ వర్గాలు పేర్కొన్నాయి.

## కర్ణాటక కొత్త ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం

**కర్ణాటక (జర్నలిస్ట్ ఫైల్) :** కర్ణాటక నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేశారు. గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ ఆయనతో ప్రమాణం చేయించారు. బుధవారం లోక్‌భవన్‌లోని గ్లాస్‌హౌస్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ వేడుకకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనాయకుడు రాహుల్ గాంధీ, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, తెలంగాణ, కేరళ, హిమాచల్ ప్రదేశ్ సీఎంలు రేవంత్ రెడ్డి, వీడీ సతీశన్, సుఖ్విందర్ సింగ్ సుఖు, ఇతర ఏఐసీసీ నేతలు హాజరయ్యారు. రాజ్యాంగం మినీబుక్‌ను చేతబట్టి డీకే ప్రమాణస్వీకారం చేశారు. అంతకుముందు వేదికపై నుంచి ప్రజలకు సాష్టాంగ నమస్కారం చేశారు. తన సీనియర్ అయిన సిద్ధరామయ్యను వేదికపైనే డీకే సత్కరించారు.

జి. పరమేశ్వర ఉపముఖ్యమంత్రిగా, మరో 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. మాజీ సీఎం సిద్ధరామయ్య కుమారుడు యతీంద్ర, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తనయుడు ప్రియాంక్ ఖర్గేకు మంత్రివర్గంలో చోటుదక్కింది. కేహెచ్ మునియప్ప, కె.జె.జార్జ్, ఎంబీ పాటిల్, రామలింగారెడ్డి, సతీశ్ జర్కిహోళి, కృష్ణబైరి గౌడ, యు.టి.ఖాదిర్, ఈశ్వర్ ఖండ్రే, బైరతి సురేశ్, శరణ్ ప్రకాశ్ పాటిల్‌కు మంత్రి పదవులు దక్కాయి.

## హాస్టళ్లను, గురుకులాలను సిద్ధం చేయండి



- **రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆదేశం**

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** వచ్చే నెల 12 నుంచి నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో బీసీ హాస్టళ్లను, గురుకులాల భవనాలను సిద్ధం చేయాలని, విద్యార్థుల సంఖ్య పెంచేలా అడ్మిషన్లపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. బీసీ బిడ్డలెవరూ బడి బయట ఉండకూడదని స్పష్టంచేశారు. హాస్టళ్లు, తరగతి, విశ్రాంతి గదులను పరిశుభ్రం చేయాలని, పరిశుద్ధమైన నీరందించేలా చూడాలన్నారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖాధికారులతో మంత్రి సవిత బుధవారం సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లలో అడ్మిషన్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆర్వో ప్లాంట్లు, కిటికీలు, ద్వారాలకు దోమ తెరల ఏర్పాటు గురించి ఆరా తీశారు. బీసీ బిడ్డలు విద్యకు దూరంగా కాకూడదన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి హాస్టళ్లు, గురుకుల పాఠశాలల్లో విద్యతో పాటు ఆరోగ్య, ఆహార భద్రతకు అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. సన్నబియ్యంతో భోజనం, తల్లికి వందనం, విద్యా మిత్ర కిట్లు అందజేయడంతో పాటు సకాలంలో డైట్, కాస్మోటిక్ ఛార్జీల చెల్లింపు, పరిశుభ్రత, స్వచ్ఛమైన తాగునీటి కల్పనకు ప్రాధాన్యమివ్వడం వల్ల గతంలో ఎన్నడూ లేనంతగా టెన్త్, ఇంటర్‌లో బీసీ హాస్టళ్లు, గురుకులాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు. ఈ ఏడాది ప్రారంభం నుంచే బోధనపై ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని దిశా నిర్దేశం చేశారు. మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలకు విపరీతమైన డిమాండ్ ఉందన్నారు. బీసీ హాస్టళ్లలోనూ అడ్మిషన్లు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా బీసీ బిడ్డలెవరూ బడి బయట ఉండకూడదన్నారు. ఈ నెల అయిదో తేదీన గురుకుల పాఠశాల ప్రిన్సిపాళ్లు, హాస్టళ్ల వార్డెన్లు, ఏబీసీడబ్ల్యూవోలు, డీబీసీడబ్ల్యూవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. ఆ కాన్ఫరెన్స్ లో హాస్టళ్లు, గురుకులాల నిర్వహణపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని మంత్రి సవిత సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున, ఎంజేపీ గురుకులాల కార్యదర్శి మాధవీలత ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఏపీ మెడికల్ కౌన్సెల్ చైర్మన్‌గా డాక్టర్ గార్లపాటి నందకిషోర్

- **వైస్ చైర్మన్‌గా కె.వెంకట సుబ్బానాయుడు**
- **విజయవాడలో జరిగిన ఎన్నికలు**





**విజయవాడ(జర్నలిస్ట్ ఫైల్) :** ఏపీ మెడికల్ కౌన్సెల్ చైర్మన్ గా డాక్టర్ గార్లపాటి నందకిషోర్ (ఈఎన్టీ-గుంటూరు), వైస్-చైర్మన్ గా కె. వెంకట సుబ్బా నాయుడు (ఫల్మనాలజీ-ఒంగోలు) ఎన్నికయ్యారు. విజయవాడలోని కౌన్సెల్ కార్యాలయంలో బుధవారంనాడు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరిగింది. మెడికల్ కౌన్సెల్ లో సభ్యత్వం కలిగిన వైద్యులు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకున్న 13 మంది, అంతకు ముందు కూటమి ప్రభుత్వం నామినేట్ చేసిన ఎనిమిది మంది, ఎక్స్ అఫిషియో సభ్యులు (అధికారులు) నలుగురు ఓటింగ్ (మొత్తం 25)లో పాల్గొన్నారు. ఇందులో 16 - 9 ఓట్ల తేడాతో చైర్మన్ గా నందకిషోర్, అలాగే 14 - 10 ఓట్ల తేడాతో వైస్- చైర్మన్ గా సుబ్బానాయుడు గెలిచారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ కెవియన్. చక్రధర్ బాబు వెల్లడించారు.

**ముగ్గురు కార్య నిర్వాహక సభ్యుల ఎన్నిక :** నూతన ఛైర్మన్ నేతృత్వంలో ముగ్గురు కార్యనిర్వాహక సభ్యుల ఎన్నిక జరిగింది. మెడికల్ కౌన్సిల్ మాజీ ఛైర్మన్ డాక్టర్ శ్రీహరిరావు, డాక్టర్ ఏవీ సుబ్బారెడ్డి, డాక్టర్ స్వర్ణ గీత 14-9 ఓట్ల తేడా( ఒక్కొక్కరు)తో గెలుపొందారని నూతన ఛైర్మన్ డాక్టర్ నంనీదకిషోర్ తెలిపారు.

నూతన ఛైర్మన్ పదవీ కాలం రెండేళ్లు. వైస్ ఛైర్మన్, కార్య నిర్వాహక సభ్యులు ఏడాదికి ఒకసారి మారతారు. కౌన్సిల్ పదవీ కాలం ఐదేళ్లు.

**2006 తర్వాత తొలిసారిగా :** కౌన్సెల్‌కు చివరిగా ఎన్నికలు 2006లో జరిగాయి. అ తరువాత కూటమి ప్రభుత్వం హయాంలో ఎన్నికలు ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగాయి. 2006 తరువాత ఎన్నికలు జరగనశీదున కౌన్సెల్ సభ్యుల నియామకాలు జరుగుతూ వచ్చాయ. ఇదే క్రమంలో కిందటి ఏడాది నామినేట్ విధానంలో ఎంపిక చేసిన సభ్యులు కలిసి ఎన్నుకున్న ఛైర్మన్, వైస్-ఛైర్మన్ డి. శ్రీహరిబాబు, జి. సుజాతల పదవీకాలం గత ఫిబ్రవరిలో ముగిసింది.

**వైద్య రంగంలో ఉత్తమ ప్రమాణాల పెంపునకు కృషి: గార్లపాటి నందకిషోర్, సుబ్బానాయుడు**

వైద్య రంగంలో ఉత్తమ ప్రమాణాల పెంపునకు కృషి చేస్తామని నూతన ఛైర్మన్ నందకిషోర్, వైస్ ఛైర్మన్ డాక్టర్ కె.వెంకట సుబ్బానాయుడు వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో కౌన్సెల్ తరపున బాధ్యతలు సమర్ధంగా నిర్వర్తిస్తామని చెప్పారు. సహచర సభ్యుల భాగస్వామ్యంతో ముందుకు సాగుతామని తెలిపారు.

**15 ఏళ్ల నుంచి ఐఎంఏ తరపున కీలక బాధ్యతలు నిర్వర్తించిన నందకిషోర్:** నూతన ఛైర్మన్ నందకిషోర్ రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోసియేషన్లో వివిధ హోదాల్లో 2012 నుంచి 15 ఏళ్లపాటు కీలక బాధ్యతలు నిర్వర్తించారు. తొలుత 2012-2014లో గుంటూరు ఐఎంఏ కార్యదర్శిగా వ్యవహరించారు. ఐఎంఏ తరపునే రాష్ట్ర జాయింటు సెక్రటరీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఫామిలీ బెనిఫిట్లు స్కీమ్ సెక్రటరీ, గుంటూరు అధ్యక్షుడు, రాష్ట్ర కార్యదర్శి, ఐఎంఏ జాతీయ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, సెంట్రల్ కమిటీ మెంబర్ గా ఉన్నారు. నేషనల్ ఐఎంఏ తరపున బెస్ట్ స్టేట్ సెక్రటరీ, బెస్ట్ స్టేట్ అధ్యక్షునిగా అవార్డులు పొందారు.

**విజయవాడలోని సిద్ధార్థ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ పూర్తి! :** విజయవాడలోని సిద్దార్థ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ పూర్తిచేసిన నందకిషోర్ విశాఖపట్టణం ఆంధ్ర మెడికల్ కాలేజీల్లో ఎంఎస్ పూర్తిచేశారు. కాటూరి మెడికల్ కాలేజీలో కన్సల్టెంటు జుటీ సర్జన్, హెడ్ ఆఫ్ డిపార్టుమెంటు అండ్ అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేశారు. రాష్ట్ర ఈఎన్టీ వైద్యుల సంఘానికి కార్యదర్శిగా, కోశాధికారిగా వ్యవహరించిన నందకిషోర్ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఫైర్ ఎన్వోసీల జారీ విధాన ప్రక్రియల్లో పాల్గొన్నారు. నందకిషోర్ కు టీచింగ్ రంగంలో తొమ్మిదేళ్ల అనుభవం ఉంది

శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజీలలో ఎంబీబీఎస్, ఎండీ పూర్తిచేసిన సుబ్బానాయుడు

వైస్-ఛైర్మన్ గా ఎన్నికైన కాల్వకొల్లు వెంకట సుబ్బానాయుడు తిరుపతి శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజీ (1986)లో ఎంబీబీఎస్, 1992లో ఎండీ ఫల్మనాలజీలో పూర్తిచేశారు. నెలూరులోని నారాయణ మెడికల్ కాలేజీలో అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ పనిచేశారు.

## టూరిజం హబ్‌గా పోలవరం ప్రాజెక్ట్



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** 2027 లో వచ్చే గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును టూరిజం హబ్ గా రూపొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారని తెలిపారు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. అందుకు తగ్గట్లే లేఅవుట్ ప్లాన్ డిజైన్ తయారు చేసేందుకు 9,900 ఎకరాల విస్తీర్ణంతో లైడార్ సర్వే కూడా పూర్తి చేశామని స్పష్టం చేశారు. బుధవారం అమరావతి సచివాలయంలో పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి నిమ్మల పోలవరం ప్రాజెక్టును ఏలూరు, కొవ్వూరు, రాజమండ్రిలకు జాతీయ రహదారులతో అనుసంధానించేలా పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు.

స్పెల్ వేకి దిగువన బ్రిడ్జి నిర్మాణ పనులకు సంబంధించి డిజైన్స్ అనుమతులు, ఇతర పనుల కోసం షెడ్యూల్ ఇవ్వాలని, ఆ షెడ్యూల్ కు అనుగుణంగా కాలయాపన లేకుండా పనులు చేయాలని అధికారులను, ఏజెన్సీ ప్రతినిధులను ఆదేశించారు. ఇప్పటికే పోలవరం ప్రాజెక్ట్ లో కీలకమైన ఈసిఆర్ఎఫ్ డ్యాం పనులు గ్యాప్-1 లో 45 శాతం, గ్యాప్-2 లో 22 శాతం పూర్తయ్యాయి అని స్పష్టం చేశారు. పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు ఈ ఏడాది ఆగస్టు నాటికి పూర్తి చేసి, అనకాపల్లి వరకు గోదావరి జలాలు తీసుకెళ్తాం అని అన్నారు. ఇంక కుడి, ఎడమ ప్రధాన కాలువల టన్నెల్స్ కనెక్టివిటీల పనులు 90 శాతం పూర్తయ్యాయి తెలిపారు. ఈ సమావేశంలో జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశి భూషణ్ కుమార్, జలవనరుల శాఖ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, పోలవరం ప్రాజెక్టు ఎస్ఈ రామచంద్ర రావు, మేఘా ఇంజనీరింగ్ సంస్థ జాయింట్ సివోవో అంగర సతీష్‌బాబు, డిజిఎం మురళీ, మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పెట్టుబడులు, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్‌కు కొత్త దిశ



- **పోర్టులు, విమానాశ్రయాలు, రహదారులు, డిజిటల్ రంగాల్లో శరవేగంగా ప్రగతి: మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ప్రముఖ పెట్టుబడుల గమ్యస్థానంగా, ఆధునిక మౌలిక సదుపాయాల కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. పోర్టులు, విమానాశ్రయాలు, రహదారులు, అంతర్గత జలమార్గాలు, ఫైబర్ నెట్, డ్రోన్ టెక్నాలజీ రంగాల్లో గత రెండేళ్లలో గణనీయమైన పురోగతి సాధించినట్లు వెల్లడించారు.

సుమారు 1,053 కిలోమీటర్ల సుదీర్ఘ తీర ప్రాంతం కలిగిన రాష్ట్రంలో పోర్టు ఆధారిత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ ఏపీ మారిటైమ్ పాలసీ 2024-29ను అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. మచిలీపట్నం, రామాయపట్నం, మూలపేట, కాకినాడ గేట్‌వే పోర్టులు సుమారు రూ. 14 వేల కోట్లతో అభివృద్ధి చెందుతున్నాయని, వీటిలో మూడు పోర్టులు డిసెంబర్ 2026 నాటికి పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు.

మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపరిచేందుకు రూ. 1,522 కోట్లతో నాలుగు ఫిషింగ్ హార్బర్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, జువ్వలదిన్నె హార్బర్ దాదాపు పూర్తి దశకు చేరుకుందని తెలిపారు. దుగ్గరాజపట్నంలో మెగా షిప్ బిల్డింగ్ క్లస్టర్ ఏర్పాటుకు కేంద్ర అనుమతులు లభించాయని వెల్లడించారు.

విమానయాన రంగంలో రాష్ట్రాన్ని ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి తెలిపారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు 99 శాతం పూర్తయ్యాయని, త్వరలో కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు.

ఏపీ ఫైబర్ నెట్‌కు పునరుత్తేజం తీసుకువచ్చి గ్రామీణ ప్రాంతాలకు నాణ్యమైన డిజిటల్ సేవలు అందించేందుకు రూ. 2,800 కోట్లతో భారత్ నెట్ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతున్నామని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌ను డ్రోన్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా తీర్చిదిద్దే లక్ష్యంతో డ్రోన్ పాలసీ అమలు చేస్తూ కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 300 ఎకరాల్లో డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

రహదారుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ రూ. 861 కోట్లతో మిషన్ పాత్ హోల్ ఫ్రీ కార్యక్రమం ద్వారా వేల కిలోమీటర్ల రోడ్ల మరమ్మతులు చేపట్టామని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

## ప్రభుత్వ ప్రాధాన్య ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలి

- **పురపాలక సంఘాల్లో క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించాలి**
- **ఖర్చు పెట్టే ప్రతి రూపాయికి ఆన్ లైన్ లో బిల్లులు కనిపించాలి**
- **రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ**




**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ప్రభుత్వ ప్రాధాన్య ప్రాజెక్టుల అమలులో అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, కేటాయించిన పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి అత్యంత ప్రాధాన్యతనిస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై అధికారుల నిరంతర పర్యవేక్షణ అవసరమని ఆయన పేర్కొన్నారు.

స్థానిక మురళీ ఫార్చ్యూన్ హోటల్ లో బుధవారం మున్సిపల్ పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లతో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ను రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ... ఇంజనీరింగ్ పనుల్లో ఎదురౌతున్న భూ, సాంకేతిక, ఏజెన్సీ సమస్యల పరిష్కారమే వర్క్ షాపు లక్ష్యం అన్నారు. రాష్ట్రంలోని పురపాలక సంఘాల్లో పనిచేస్తున్న ఇంజనీర్లతో ప్రతి నెల లేదా 15 రోజులకు ఒకసారి జోన్ల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశాల ద్వారా సమస్యల పరిష్కారం వేగవంతమవడంతో పాటు పనులపై మెరుగైన అవగాహన ఏర్పడుతుందని చెప్పారు. 2019లో ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ ద్వారా రూ. 5,350 కోట్ల నిధులు మంజూరైనప్పటికీ గత ప్రభుత్వం వాటిని వినియోగించుకోలేదని పేర్కొన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా మంజూరైన రూ. 3,000 కోట్లతో పాటు ఇతర ప్రాజెక్టులను కూడా గత ప్రభుత్వంలో వినియోగించుకోలేదన్నారు.

స్వచ్ఛ భారత్, గ్రీన్ కార్పొరేషన్ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించిన మంత్రి, మురుగునీటి శుద్ధి ప్రక్రియలో పూర్తి పారదర్శకత ఉండాలని, చేసిన ప్రతి రూపాయి ఖర్చు ఆన్‌లైన్‌లో నమోదు కావాలని ఆదేశించారు. వర్షాకాలానికి ముందే నీటి కాలుష్య నివారణ చర్యలను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. బాత్రూమ్‌లు, కిచెన్‌లు, టాయిలెట్ల నుంచి వచ్చే మురుగు నీటిని శుద్ధి చేసేందుకు ఎస్‌టీపీ (ఫ్యూ) ప్లాంట్ల ఏర్పాటును వేగవంతం చేయాలని సూచించారు. ప్లాంట్ల నుంచి విడుదలయ్యే నీరు కాలువల్లోకి వెళ్లే సమయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పనుల్లో ఎదురయ్యే ఆటంకాలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన ప్లాంట్ల ఏర్పాటులో భూసేకరణ, భూముల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయడంలో కలెక్టర్ల పాత్ర కీలకమని మంత్రి పేర్కొన్నారు. వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి (వేస్ట్ టు ఎనర్జీ) లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. విజయవాడ, నెల్లూరు, కొండపల్లి ప్రాంతాల్లో ప్లాంట్ల ఏర్పాటుకు సంబంధించిన పనులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ నెల 20 వ తేదీలోపు పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

రాష్ట్రంలో 70 కొత్త అన్న క్యాంటీన్లు ప్రారంభించామని, మరో 5 అన్న క్యాంటీన్లను పది రోజుల్లో అందుబాటులోకి తీసుకొస్తామన్నరు. రాష్ట్ర వ్యాప్తంగా 153 లక్షల టన్నుల వ్యర్థాల్లో 128 లక్షల టన్నుల వ్యర్థాలను తొలగించామన్నారు. ప్రతి అధికారి తనకు అప్పగించిన ప్రాజెక్టులపై క్రమం తప్పకుండా ఫాలోఅప్ చేస్తూ లక్ష్యాలను సాధించాలని, ప్రజలకు త్వరితగతిన ప్రయోజనాలు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొంగూరు నారాయణ సూచించారు.

ఏపీయూడీఐఎఫ్‌సీ (Andhra Pradesh Urban Development and Infrastructure Finance Corporation – ఆంధ్రప్రదేశ్ పట్టణాభివృద్ధి మరియు మౌలిక సదుపాయాల ఆర్థిక సంస్థ) ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ... పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం భారీ స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి వందలాది ప్రాజెక్టులను రాష్ట్రంలోఅమలు చేస్తుందన్నారు.

ప్రభుత్వం పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, 24 గంటల తాగునీటి సరఫరా సహా మౌలిక వసతులను మెరుగుపరచడం లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, ఎక్కడైనా సమస్యలు తలెత్తితే స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో వెంటనే పరిష్కరించుకోవాలని అధికారులకు సూచించారు.

మున్సిపల్ వ్యవహారాల శాఖ ఏపియూఎఫ్ఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి. సంపత్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు వివిధ ఆర్థిక వనరుల ద్వారా సుమారు రూ. 30 వేల కోట్ల విలువైన పట్టణ మౌలిక సదుపాయాల పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.

## మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు. కడారి తిరుపతి





**పెగడపల్లి, జూన్ 03 (జర్నలిస్ట్ ఫైల్) :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారి తిరుపతి ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలు అర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ ఉద్యమ చరిత్ర రాష్ట్ర ఆవిర్భావ ప్రాధాన్యత అభివృద్ధి ప్రస్థానం మరియు ప్రజా సంక్షేమం కార్యక్రమాలపై నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు అరుణ- శ్రీనివాస్, వెంగళాయిపేట సర్పంచ్ గోపాల్ ఉపసర్పంచ్ రాజేందర్, నందగిరి ఉపసర్పంచ్ శేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కిషన్, విజయభాస్కర్,లక్ష్మీరాజశీ, అంజి నాయక్, మహేష్, శ్రీనివాస్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు అనిల్ గౌడ్,జిల్లా యూత్ నాయకులు మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రవి నాయక్, మాజీ ఎంపీటీసీలు కృష్ణ హరి, వెంకట్ రావు, నాయకులు చాట్ల ప్రశాంత్, తోట మల్లేశం,కట్ల సత్తయ్య, శ్రీనివాస్, నీరటి రాజేందర్, రాజ్ కుమార్, మహేందర్, తిరుపతిరెడ్డి, తౌటు గంగాధర్, సతీష్ గౌడ్, వెంకటరమణ, కొమురయ్య,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి శానిటరీ వస్తువుల కిట్స్ పంపిణీ. సర్పంచ్ అరుణ- శ్రీనివాస్



**పెగడపల్లి, జూన్ 03 (జర్నలిస్ట్ ఫైల్) :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం పెగడపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం రోజున గ్రామ సర్పంచ్ అరుణ- శ్రీనివాస్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బందికి సానిటరీ వస్తువుల కిట్స్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రేమ్ సాగర్ చేతుల మీదుగా అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ శశి కుమార్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాములు గౌడ్, ఉప సర్పంచ్,గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,అంగన్వాడి టీచర్లు , ఆశా వర్కర్లు, మహిళా సంఘం సభ్యులు, కుల సంఘాల నాయకులు, పంచాయతీ కార్యదర్శి,సిబ్బంది, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**శ్రీరంగపురం, జూన్ 03 (జర్నలిస్ట్ ఫైల్) :** శ్రీరంగపురం మండలం నాగరాల గ్రామంలో మూడు సెంటర్లలో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఘణపురం రాధాకృష్ణ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అధ్యక్షుడు మొదటి సెంటర్ లో గొలవాల వెంకటయ్య, రెండవ సెంటర్లో మల్లయ్య, మూడవ సెంటర్లో చీర్ల వెంకటస్వామి జెండా ఆవిష్కరించారు అనంతరం జి.రాధాకృష్ణ గారు మాట్లాడుతూ కేసీఆర్ కేటీఆర్ నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర సహకారమైందని అమరవీరుల త్యాగాలు గుర్తు చేసుకున్నారు రాష్ట్ర అభివృద్ధిలో కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో కార్యక్రమాలు సజావుగా జరిగాయని ఆయన అన్నారు ఈ పన్నెండు సంవత్సరాల పూర్తి చేసుకోవడం ఈ పన్నెండు సంవత్సరాల ఉద్యమాన్ని గుర్తుచేస్తూ మాట్లాడారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మహేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## బడి పిలుస్తోంది కార్యక్రమాన్ని ఉద్యమంలా నిర్వహించి ప్రతి బడిఈడు చిన్నారిని పాఠశాలలో చేర్పించాలి

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల, జూన్ 03 (జర్నలిస్ట్ ఫైల్) :** జిల్లాలో ఒక్క బడిఈడు చిన్నారి కూడా విద్యకు దూరం కాకుండా చూడడమే లక్ష్యంగా “బడి పిలుస్తోంది” కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి, పాఠశాల వెలుపల ఉన్న ప్రతి చిన్నారిని గుర్తించి పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్లో “బడి పిలుస్తోంది” కార్యక్రమం అమలుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డీఆర్ఓ రాము నాయక్, డీఈఓ జనార్దన్ రెడ్డి, ఐసీడీఎస్ పీడీ లీలావతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఐదేళ్లకు పైబడిన పిల్లల విభాగంలో మొత్తం 14 వేల మంది చిన్నారులను పాఠశాలల్లో చేర్చే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని తెలిపారు. ప్రస్తుతం 8,778 మంది పిల్లలు నమోదు కాగా, ఈ సంఖ్యను తక్షణమే 10 వేల మందికి పెంచేలా క్షేత్రస్థాయిలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 14,248 అడ్మిషన్ల లక్ష్యానికి గాను ప్రస్తుతం 8,778 అడ్మిషన్లు నమోదయ్యాయని, మిగిలిన లక్ష్యాన్ని త్వరితగతిన సాధించే దిశగా అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే రెండవ తరగతి నుంచి పదవ తరగతి వరకు 1,31,974 అడ్మిషన్ల లక్ష్యానికి గాను 1,17,920 అడ్మిషన్లు పూర్తయ్యాయని, ప్రస్తుతం 89.33 శాతం నమోదైన ప్రవేశాలను 90 శాతానికి పైగా పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.మొదటి తరగతి అడ్మిషన్ల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించిన కలెక్టర్, పాఠశాలల్లో ఇంకా చేరని పిల్లలను ఇంటింటికీ వెళ్లి గుర్తించి ప్రవేశాలు కల్పించాలని ఆదేశించారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఎల్కేజీ, యూకేజీ పూర్తి చేసి ఐదేళ్లు నిండిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల మొదటి తరగతిలో చేర్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. “బడి పిలుస్తోంది” కార్యక్రమాన్ని ప్రజా భాగస్వామ్యంతో విజయవంతం చేసి జిల్లాలో విద్యా నమోదు శాతాన్ని మరింత పెంచేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు


## నిర్మల్ జిల్లాలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-కలెక్టరేట్, పోలీసు శాఖ, ఆర్జీయూకేటీ బాసరలో వైభవంగా నిర్వహణ అమరవీరులకు ఘన నివాళులు**



**నిర్మల్ జిల్లా, జూన్ 03(జర్నలిస్ట్ ఫైల్):** తెలంగాణ రాష్ట్ర 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం నిర్మల్ జిల్లా వ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. జిల్లా కలెక్టరేట్, కలెక్టర్ క్యాంపు కార్యాలయం, జిల్లా పోలీసు కార్యాలయం, ఆర్జీయూకేటీ బాసరతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకావిష్కరణలు, అమరవీరులకు నివాళులు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవ వాతావరణం నెలకొంది. జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రధాన కార్యక్రమానికి ప్రభుత్వ విప్ వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా తెలంగాణ ఉద్యమ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన ఆయన పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన ప్రభుత్వ సందేశాన్ని చదివి వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలితంగా నిర్మల్ జిల్లా అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తోందని పేర్కొన్నారు. మహిళా సంఘాలకు మంజూరైన రూ. 74.93 కోట్ల చెక్కును, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ కమిషన్కు సంబంధించిన రూ. 3.94 కోట్ల చెక్కును అందజేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను పరిశీలించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు, మిఠాయిలు అందజేసి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఎస్పీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు అధికారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. అంతకుముందు జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, ఏఆర్ హెడ్క్వార్టర్స్లో ఆర్ఐ రామ్ నిరంజన్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇక ఆర్జీయూకేటీ బాసరలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల ఫలంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదివి భవిష్యత్తులో సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలని సూచించారు. ఆర్జీయూకేటీ బాసర దేశంలోనే అత్యుత్తమ విద్యాసంస్థగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల, ప్రభుత్వ విప్ వేముల వీరేశం, అదనపు కలెక్టర్లు, పోలీసు అధికారులు, అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎంకు చిత్రపటం బహూకరించిన మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు దావ స్వాతి రమేష్



**బెల్లంపల్లి, జూన్ 03 :** ఆసిఫాబాద్ లో జరిగిన బహిరంగ సభలో తెలంగాణ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్తో కలిసి బెల్లంపల్లి మున్సిపల్ చైర్పర్సన్ దావ స్వాతి రమేష్ దంపతులు కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తన మనవడితో ఉన్న అందమైన చిత్రపటాన్ని బహూకరించారు. అలాగే బెల్లంపల్లి మున్సిపాలిటీకి తగిన నిధులు మంజూరు చేసి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని ముఖ్యమంత్రిని కోరిన మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి.

## ముదిరాజ్ కులస్తులను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చాలి:



**-మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్**

**రామ్ మందిర్ ఏరియా, జూన్ 03 (జర్నలిస్ట్ ఫైల్) :** తెలంగాణ రాష్ట్రంలోని ముదిరాజ్ కులస్తులను బీసీ-డీ కేటగిరీ నుంచి బీసీ-ఏ కేటగిరీలోకి మార్చాలని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో ముదిరాజ్ కులస్తులు రాష్ట్రంలోనే అధిక జనాభా కలిగిన వెనుకబడిన వర్గంగా గుర్తించబడిన నేపథ్యంలో, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆసిఫాబాద్ పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణంలో రామగుండం ఎన్టీపీసీ జ్యోతి పవన్లో స్థానిక నాయకులతో సమావేశమైన బండ ప్రకాష్ మాట్లాడుతూ, ముదిరాజ్ కులస్తుల సామాజిక, విద్యా, ఆర్థిక అభివృద్ధి కోసం బీసీ-ఏ కేటగిరీలో చేర్చడం అత్యవసరమని అన్నారు. రాబోయే రోజుల్లో ముదిరాజ్ యువతను, విద్యావంతులను, ప్రజాప్రతినిధులను ఏకం చేస్తూ ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రామగుండం ప్రాంత నాయకులు బండ ప్రకాష్ ముదిరాజ్ను శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బల్ల సత్తయ్య, పిల్లి శివయ్య, సోమన్న, జిల్లా నాయకులు పిడుగు కృష్ణ, దబ్బెట శంకర్, అప్పరాజు ప్రభాకర్, గొలుసు జ్యోతి నాగరాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# పేటలో ఘనంగా జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## భీమన్నపల్లి శంకర్ విగ్రహాన్ని సదాశివపేటలోని మినీ ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలన్న 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత



(జర్నలిస్ట్ ఫైల్) సంగారెడ్డి ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వేడుకల్లో సదాశివపేట పట్టణ 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో హాజరై తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తెలంగాణ ఆవిర్భావ లక్ష్యమని పేర్కొంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాధన కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఇట్టి సందర్భంగా పులిమామిడి మమత మాట్లాడుతూ తొలి అమరుడా నీకు జోహార్లు అంటూ ఆనాడు మొదటగా 1969 జనవరి 13న ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలంగాణ విద్యార్థుల కార్యాచరణ సమితి ఏర్పాటయ్యిందని, ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా పలువురు కలిసి తెలంగాణ పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారన్నారు. 1969 జనవరి 24న మన సదాశివపేటలో ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు కాల్పులు జరపడంతో 14 మంది గాయపడ్డారు. ఈ ఘటనలో 17 ఏళ్ల విద్యార్థి భీమనపల్లి శంకర్, సారా కృష్ణలు తీవ్రంగా గాయపడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారని పులిమామిడి మమత గుర్తుచేశారు. వారి కుటుంబాలకు మన ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని నాయకులకు విజ్ఞప్తి చేశారు.1969 తెలంగాణ ఉద్యమంలో భీమన్ పల్లి శంకర్ తొలి అమరుడిగా చరిత్రలో నిలిచాడన్నారు. వారి విగ్రహాన్ని మినీ ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. సి.ఎం.రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత పురోగతి సాధించాలని కోరుకుంటూ ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్స్, మున్సిపల్ కమీషనర్, అధికారులు, అనధికారులు, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎందరో మహానుభావుల త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తి ఫలితం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వినోద్ రాథోడ్

## పడమటి తండా గ్రామపంచాయతీలో జెండా ఎగరవేసిన సర్పంచ్ వినోద్ రాథోడ్



(జర్నలిస్ట్ ఫైల్) మహేశ్వరం జూన్ 03 :రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పడమటి తండా లో సర్పంచ్ వినోద్ రాథోడ్ మాట్లాడుతూఎందరో మహానుభావుల త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తి ఫలితం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అని పడమటి తండా. సర్పంచ్ వినోద్ రాథోడ్ అన్నారు. మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మహేశ్వరం మండలం పడమటి తండా గ్రామంలో సర్పంచ్ వినోద్ రాథోడ్ జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎందరో మహానుభావుల త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తి ఫలితంగానే రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణను సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, ఆర్థిక పురోగతి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తున్నదని సర్పంచ్ వినోద్ రాథోడ్ చెప్పారు ఈ కార్యక్రమంలో పడమటి తండా సర్పంచ్ వినోద్ రాథోడ్ ఉప సర్పంచ్ రాజు నాయక్ వార్డు సభ్యులు శ్రీను, బాబూలాల్, తిరుపతి, బుజ్జి, సేవ్య, మరియు సెక్యూరిటీ సుభద్రాదేవి మరియు గ్రామ పెద్దలు లక్ష్మణ్,భాస్కర్,సురేష్, రవి,గోవింద్,బాబు మరియు గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# హరీశ్ రావు జన్మదినోత్సవం సందర్భంగా పాటల సీడీ ఆవిష్కరణ



(జర్నలిస్ట్ ఫైల్) సంగారెడ్డి ప్రతినిధి:బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని యువ నాయకుడు వికాస్ రూపొందించిన ప్రత్యేక పాటల సీడీని మాజీ మంత్రి హరీశ్ రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, హరీశ్ రావు నాయకత్వం తెలంగాణ రాష్ట్రానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో హరీశ్ రావు కీలక పాత్ర పోషించారని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన చొరవ, నిబద్ధత రాష్ట్ర ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు.తెలంగాణ ఉద్యమం నుంచి రాష్ట్ర నిర్మాణం వరకు హరీశ్ రావు చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల కోసం నిరంతరం పనిచేసే నాయకుడిగా హరీశ్ రావు ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు.

# పుచ్చకాయల శ్రీనివాసరావు సేవలు చిరస్మరణీయం

## సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్-గూడూరుపాడు లో ఘనంగా 20వ వర్ధంతి వేడుకలు



ఖమ్మం , (గూడూరుపాడు) , జూన్ 03 : సీపీఐ సీనియర్ నాయకులు గూడూరుపాడు గ్రామ మాజీ సర్పంచ్, అమరజీవి కామ్రేడ్ పుచ్చకాయల శ్రీనివాసరావు సేవలు చిరస్మరణీయం అని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం గూడూరు పాడు గ్రామంలోని ఆయన స్మారక స్తూపం వద్ద 20వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తో పాటు ఆయన తనయులు పుచ్చకాయల కమలాకర్, పుచ్చకాయల ప్రభాకర్ స్మారక స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో దండి సురేష్ మాట్లాడుతూ పుచ్చకాయల శ్రీనివాసరావు ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జీవితాంతం పోరాడిన నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నాయకుడని కొనియాడారు.గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, కూలీలు, పేదలు ఎదుర్కొనే సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తూ ప్రజా ప్రయోజనాల కోసం అహర్నిశలు శ్రమించారని గుర్తు చేశారు. గ్రామ అభివృద్ధి, సామాజిక సమానత్వం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి తరతరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించిన సమయంలో గ్రామ అభివృద్ధికి విశేష కృషి చేసి ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ఎప్పుడూ ముందుండేవారని, పార్టీ బలోపేతం కోసం కూడా విశేషంగా కృషి చేశారని అన్నారు. ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు.ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో శ్రీనివాసరావు ఆశయాలు, విలువలు మరింత అవసరమని, యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రజాసేవకు అంకితమవ్వాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ సమాజంలో మార్పు తీసుకురావడమే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని అన్నారు.అనంతరం నాయకులు, కార్యకర్తలు పుచ్చకాయల శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే రెండు నిమిషాల మౌనం పాటించి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్దినేని కర్ణ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మండల సమితి సభ్యులు రామ్మూర్తి, గ్రామ కార్యదర్శి బండి సాయిరాం, సహాయ కార్యదర్శి దాసరి పున్నయ్య, గ్రామ నాయకులు ఎర్రబోయిన వెంకట నరసయ్య, పోడేటి అంజయ్య, కరణం పెద్ద ఉపేందర్, బండి మాధవరావు, ఎర్రబోయిన మధు గోగినపల్లి రామ్మూర్తి, అద్దంకి భాస్కర్, చల్లా నాగరాజు, సిద్ధినేని శేఖర్ , శీలం నాగార్జున, వెలుతురు పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకమును ఎగురవేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



ఖమ్మం ,జూన్ 03 (జర్నలిస్ట్ ఫైల్) :జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు,సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ పతాకమును ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఈరోజు మనందరికీ ఎంతో పవిత్రమైన, చారిత్రాత్మకమైన రోజుఅని, దశాబ్దాల ఆకాంక్ష, ఎందరో వీరుల పోరాట ఫలితంగా సాధించుకున్న మన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని జరుపుకోవడం మనందరికీ గర్వకారణం అని తెలిపారు. తెలంగాణ ప్రజల హృదయ స్పందనను అర్థం చేసుకుని, వారి చిరకాల స్వప్నాన్ని నిజం చేసిన ఘనత మన కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది. ఆనాటి యు పి ఎ చైర్ పర్సన్ సోనియా గాంధీ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం, పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ చేసిన అవిశ్రాంత పోరాటం వల్లే నేడు మనమంతా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో స్వేచ్ఛగా శ్వాస తీసుకుంటున్నాం. "నీళ్లు, నిధులు, నియమాలు" అనే నినాదంతో సాగిన ఈ సుదీర్ఘ పోరాటంలో, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ తెలంగాణ ప్రజల పక్షానే నిలిచింది.ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను మనం ఎప్పటికీ మరువకూడదు. వారి త్యాగఫలితమే ఈరోజుప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను మనం ఎప్పటికీ మరువకూడదు. వారి త్యాగఫలితమే ఈరోజు మనం చూస్తున్న స్వయంపాలనా తెలంగాణ.ఆనాడు ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చి మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ నేడు తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడానికి, పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తోంది. రైతులు, యువత, మహిళల అభ్యున్నతే ధ్యేయంగా మన ప్రభుత్వం ముందుకు సాగుతోంది.గత పదేళ్ల పాలనలో ఎదురైన ఆర్థిక ఇబ్బందులను, ప్రజాస్వామ్య ఆకాంక్షల అణచివేతను అధిగమించి, ప్రజల ఆశయాలకు అనుగుణంగా బంగారు తెలంగాణను నిర్మించుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని,తెలంగాణ ప్రజల భవిష్యత్ తరాలకు బంగారు బాటలు వేస్తూ అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు పరుస్తున్న ప్రభుత్వ రథ సారథులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, సహచర మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలిపి మనం అందరం ప్రజాపాలన గావిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని, అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలకు వివరించాలని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గడప గడపకు వెళ్లి వివరించాలని తద్వారా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలన్నారు.అదేవిధంగా మరోసారి తెలంగాణ అమరవీరులకు జోహార్లుఅర్పిస్తూ, ఖమ్మం జిల్లా ప్రజలందరికీ తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని,జై హింద్! జై తెలంగాణ! అని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు,సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భానోత్ బాలాజీ నాయక్,తాజా మాజీ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర రావు,దుద్దుకూరి వేంకటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు తూములూరు లక్ష్మీనరసింహారావు,కిలారు అనిల్ కుమార్,కల్వకుంట్ల గోపాల్,రామసహాయం హరిత రెడ్డి,దేవత్ శంకర్ నాయక్, కొట్టే రాజశేఖర్ జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ,బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, నగర కాంగ్రెస్ కమిటి మైనారిటీ అధ్యక్షులు షేక్ ఖైసర్ అబ్బాస్ భేగ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్, కొట్టేముక్కల నాగేశ్వరరావు, విప్లవ కుమార్,ఆజ్గర్,నగర కాంగ్రెస్ నాయకులు కమతం రామకృష్ణ, సాధే శంకర్ ,పర్వత శ్రీనివాస్, గద్దం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, ఫజల్,కిలారు వెంకటరమణ,తిరుమలశెట్టి జయప్రకాశ్ నాయుడు, వసీం భాయ్, రమణ,యశ్వంత్,నాగేశ్వరరావు,వీరయ్య గౌడ్,కందుల శ్రీను,పుల్లారావు, బలుసు లక్ష్మీ, చల్లా ప్రతిభారెడ్డి, సుకన్య,అన్నపూర్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# సమసమాజ స్థాపనే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం : బండి రమేష్



కూకట్‌పల్లి, జూన్ 03 (జర్నలిస్ట్ ఫైల్) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమసమాజ స్థాపనే లక్ష్యంగా ముందుకు సాగుతోందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని బోయిన్‌పల్లి, బాలానగర్, మూసాపేట, అల్లాపూర్ ప్రాంతాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, సకల జనుల పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో దోచుకోవడం, దాచుకోవడం తరహాలో పాలన సాగిందని విమర్శించారు. ప్రస్తుతం అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన అజెండాగా తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందేలా కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు.మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులను చేసే లక్ష్యంతో పెట్రోల్ బంకులు, సూపర్ మార్కెట్లు, బస్సుల కేటాయింపు వంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతోందన్నారు. ప్రజాపాలనలో ప్రతి పేద కుటుంబానికి ఇల్లు నిర్మించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, సన్న బియ్యం పంపిణీ ద్వారా నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామని చెప్పారు.రైతులకు రుణమాఫీతో పాటు బోనస్ అందించామని, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ, మైనారిటీ, ఎస్సీ సెల్, బీసీ సెల్, సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం ఫాబిసిటీ లో 33కేవి విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించిన రంగారెడ్డి జిల్లా జోన్ చీఫ్ ఇంజనీర్ పాండ్యా నాయక్



(జర్నలిస్ట్ ఫైల్) మహేశ్వరం జూన్ 03 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలంలో.. 02.06.2026 మంగళవారం మహేశ్వరం పరిధి లోని ఫాబిసిటీ 33కేవీ విద్యుత్ ఉపకేంద్రములో 12.5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ని అలాగే ఫ్యూచర్ సిటీ లోని మీర్ఖాన్ పేట్ 33కేవీ విద్యుత్ ఉపకేంద్రం లో 8 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ల ను రంగారెడ్డి జోన్ చీఫ్ ఇంజనీర్ పాండ్య నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దాదాపు 3కోట్ల రూపాయల తో వీటిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటివల్ల ఫాబిసిటీ లోని పరిశ్రమలకు అలాగే ఫ్యూచర్ సిటీ లో ఏర్పాటు చేసే పరిశ్రమలకు నిరంతరమైన, నాణ్యమైన విద్యుత్ అందుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో రాజేంద్రనగర్ ఎస్ ఈ శ్రీరామ్ మోహన్, డిఈ లు గోపాలకృష్ణ, భాస్కర్, ఏడిఈ లు రామలింగారెడ్డి, స్వాతి ఏఈ లు చక్రపాణి, వేణుగోపాలరెడ్డి, రవితేజ, నర్సింహారావు లు పాల్గొన్నారు.

# పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ కు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ఉప ముఖ్యమంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు కవాతు నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. - పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం, పోలీస్ హెడ్ క్వాటర్స్ లో అడిషనల్ డీసీపీ కుమారస్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు పోలీస్, హోంగార్డు, మినిస్ట్రీయల్ స్టాఫ్ సిబ్బందికి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఖమ్మం,జూన్ 03 (జర్నలిస్ట్ ఫైల్) :తెలంగాణ ఆవిర్భవదినాన్ని పురస్కరించుకొని మనం గ్రానైట్ అండ్ ట్రేడర్స్ మార్కర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వారి కార్యాలయం నందు జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. సంఘం యొక్క గౌరవ సలహాదారులు అదాలత్ నరేందర్ జాతీయ జెండాను ఆవిష్కరిస్తూ తెలంగాణ అమరవీరుల త్యాగాలను ఎన్నడు మర్చిపోము అంటూ అమరవీరులకు నివాళులు అర్పిస్తూ తెలంగాణ తల్లికి జై తెలంగాణ అంటూ నినాదాలతో కదం తొక్కుతూ జెండాను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు అదాలత్ నరేందర్ తో పాటు గౌరవ అధ్యక్షులు ఉపేందర్, సంఘం అధ్యక్షుడు నూనావత్ కిషన్, ఉపాధ్యక్షులు నజీర్, పాషా, భద్రం, సెక్రెటరీ జానీ, ట్రెజరర్ ఆకుల సైదులు, నామల నరసింహారావు, కత్రం గిరి, గట్ల అంజయ్య ,పుట్ల రఘుబాబు, హనుమంతరావు, రాంబాబు,వడ్లకొండ శ్రీను, వీరబాబు పాల్గొనడం జరిగింది.

# స్వరాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారుడిగా గర్విస్తున్నా

## కప్పాటి పాండురంగారెడ్డి

## అహింసాయుత మార్గంలో సాధించుకున్న తెలంగాణ

## ఘనంగా 12వ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మహేశ్వరం (జర్నలిస్ట్ ఫైల్) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ...దేశ చరిత్రలో అత్యంత ప్రతిష్టాత్మకంగా, అహింసాయుత మార్గంలో, ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం నేడు దేశంలోనే సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకుందని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ పూర్వ చైర్మన్,టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకుంటున్న తరుణంలో, మంగళవారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. స్వరాష్ట్ర సాధన కోసం పోరాడిన ఒక ఉద్యమకారుడిగా ఈ వేడుకల్లో భాగస్వామిని కావడం తనకు ఎంతో గర్వంగా ఉందంటూ ఆయన తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.?ఈ సందర్భంగా కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ....ఉద్యమ ప్రస్థానంలో భాగస్వామ్యం గొప్ప అనుభూతి?"2001 ఏప్రిల్ 27న ఊపిరి పోసుకున్న తెలంగాణ రాష్ట్ర సమితి ( టిఆర్ఎస్) ద్వారా మలిదశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొనే అవకాశం నాకు దక్కింది. కందుకూరు మండల మొట్టమొదటి పార్టీ కన్వీనర్‌గా, మండల అధ్యక్షుడిగా, జిల్లా కార్యవర్గ సభ్యునిగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్‌గా, రాజకీయ జేఏసీ అధికార ప్రతినిధిగా మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఉద్యమ నాయకుడితో కలిసి నడిచే అరుదైన అవకాశం నాకు లభించింది."?శాంతియుత పోరాటం: 14 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా, శాంతియుతంగా, అహింసా మార్గంలో సాగిన ఉద్యమం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచింది.ఎందరో అమరవీరుల ఆత్మబలిదానాలు, ఉద్యమకారుల పోరాటాలు అన్ని వర్గాల ప్రజల క్రియాశీలక భాగస్వామ్యం, రాజకీయ జేఏసీ ( జేఏసీ ) తోడ్పాటుతో తెలంగాణ ప్రజల దశాబ్దాల కల 2 జూన్ 2014న సాకారమైంది.ఉద్యమ కాలంలో ఎన్నో అవమానాలను, ఆటుపోట్లను, ఆర్థిక నష్టాలను, వ్యక్తిగత ఇబ్బందులను ఎదుర్కొన్నప్పటికీ... ప్రజల ఆశీర్వాదంతో, భగవంతుడి దయతో ఉద్యమకారుడిగా నిలదొక్కుకోగలిగానని పాండురంగారెడ్డి గుర్తుచేసుకున్నారు.స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత తెలంగాణ ప్రభుత్వంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా సేవలు అందించే అవకాశం రావడం, నేడు ఈ 12వ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో గర్వంగా పాల్గొనడం తన జీవితంలోనే అత్యంత గొప్ప అనుభూతిని ఇచ్చిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అమరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ మరింత ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.

# గొల్లగూడెం రోడ్ లోని విలువైన ప్రభుత్వ స్థలాల కబ్జాలపై విచారణ జరిపించాలి

## : సిపిఎం నేతల డిమాండ్



ఖమ్మం,జూన్ 03(జర్నలిస్ట్ ఫైల్): వివిధ జిఓ ల పేరుతో ప్రభుత్వ స్థలాలను మాజీ, ప్రస్తుత ప్రజా ప్రతినిధులు, కొద్దిమంది నాయకులు చేసుకున్న అక్రమ క్రమబద్ధీకరణపై విచారణ జరిపించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. కాల్వల స్థలాలను, ఎన్ ఎస్ పి స్థలాలను, వివిధ రకాల ప్రభుత్వ స్థలాలను కొద్దిమంది కబ్జాలు చేస్తుంటే చోద్యం చూస్తున్న అధికారుల తీరు పట్ల తీవ్ర నిరసనలు వ్యక్తం చేశారు. నగరంలో కోట్లు విలువచేసే ప్రభుత్వ స్థలాలను గుర్తించి, ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిపిఎం పార్టీ బృందం పరిశీలన సందర్భంగా పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోజుకో డ్రామా.. పూటకో నాటకం : మంత్రి సవిత

- అమరావతిపై విషంకక్కుతున్న వైసీపీ నాయకుడు
- నాడు అమరావతి రైతులపై తప్పుడు కేసులు...
- నేడు నేనున్నానంటూ మొసలి కన్నీరు
- నలుగురున్న నీ ఫ్యామిలీకి 4 ప్యాలెస్‌లు
- 5 కోట్ల మంది ఆంధ్రులకు మంచి రాజధాని వద్దా..?
- మెగా డీఎస్సీపై తప్పుడు ఆరోపణలు
- జగన్ తీరును ఎండగట్టిన మంత్రి సవిత



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** అమరావతి రాజధానికి మొదట అనుకూలమని చెప్పి అధికారంలోకి రాగానే గొడ్డలి వేటు వేసిన నీచ చరిత్ర జగన్మోహన్ రెడ్డిదని బీసీ సంక్షేమశాఖ మంత్రి సవితమ్మ ధ్వజమెత్తారు. నాడు అక్రమ కేసులతో అమరావతి రైతులను ఇబ్బంది పెట్టిన జగన్.. నేడు మొసలి కన్నీరు కార్చుచున్నారని మండిపడ్డారు. జగన్ డైవర్ట్ పాలిటిక్స్ కోసం అమరావతి రైతులను వాడుకోవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. సూర్య చంద్రులు ఉన్నంత కాలం అమరావతి రైతుల త్యాగాలను రాష్ట్ర ప్రజలు మరిచిపోరని కొనియాడారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో పాల్గొనడానికి వచ్చిన మంత్రి సవిత తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర భవిష్యత్ ఆలోచించి చంద్రబాబు నాయుడు గారి పిలుపు మేరకు అమరావతి ప్రాంత రైతులు సుమారు 34వేల ఎకరాలు ఇచ్చారన్నారు. రూపాయి ఖర్చు లేకుండా విజయవంతంగా ల్యాండ్ పూలింగ్ చేసిన ఘనత చంద్రబాబు నాయుడిదేనన్నారు. యువత భవిష్యత్ దృష్ట్యా అమరావతి నిర్మాణం ప్రారంభిస్తే.. జగన్మోహన్ రెడ్డి అధికారం అడ్డం పెట్టుకుని మూడు ముక్కలాట ఆడి రాజధాని ప్రాజెక్టు అటకెక్కించాడని మండిపడ్డారు. జగన్ లాంటి వ్యక్తులకు భయపడే అమరావతికి చట్టబద్ధత హోదా తీసుకొచ్చామని, అయినప్పటికీ రాజధానిపై తన అక్కసును వెళ్లగక్కుతూనే ఉన్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. గతంలో అనంతపురంలో కియా పరిశ్రమ రాకుండా అడ్డుకోవాలని చూశారని అన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు, ఉద్యోగాలు, పెట్టుబడులు రాకుండా చేయాలని జగన్మోహన్ రెడ్డి కుట్ర పన్నుతున్నారని తీవ్రంగా మండిపడ్డారు.

**జగన్ ఫ్యామిలీకి ప్యాలెస్ లు.. 5 కోట్ల ఆంధ్రులకు రాజధాని వద్దా..? :** జగన్ ఫ్యామిలీ ఉండటానికి మాత్రం వందల ఎకరాల్లో భవనాలు నిర్మించుకోవచ్చు...అయిదు కోట్ల ఆంధ్రులకు మాత్రం రాజధాని వద్దంటూ వితండవాదం చేస్తున్నాడని మంత్రి సవిత మండిపడ్డారు. జగన్, ఆయన భార్య, ఇద్దరు పిల్లలు ఉండటానికి రుషికొండలో రూ. 500 కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేశారన్నారు. కానీ రాజధాని నిర్మాణానికి అసలు ఖర్చు ఎందుకని ప్రభుత్వంపై పడి ఏడుస్తున్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. తాడేపల్లిలో 2 ఎకరాల్లో, హైదరాబాద్ లో 30 ఎకరాల్లో, పులివెందులలో వందల ఎకరాల్లో ప్యాలస్ లు నిర్మించుకోవచ్చా... రాజధానికి మాత్రం కేవలం 400 ఎకరాలు ఉంటే సరిపోతాయని చెప్పి ప్రజలను మోసం చేస్తున్నాడని అన్నారు. అమరావతి రాజధానికి మొదట అనుకూలమని చెప్పి అధికారంలోకి రాగానే గొడ్డలి వేటు వేసిన నీచ చరిత్ర జగన్మోహన్ రెడ్డిదని ధ్వజమెత్తారు. నాడు అక్రమ కేసులతో అమరావతి రైతులను ఇబ్బంది పెట్టిన జగన్.. నేడు మొసలి కన్నీరు కార్చుతున్నారని మండిపడ్డారు. జగన్ డైవర్ట్ పాలిటిక్స్ కోసం అమరావతి రైతులను వాడుకోవడం చాలా బాధాకరమన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఏం మాట్లాడాలో తెలియ జగన్ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని జగన్ పై మంత్రి సవిత మండిపడ్డారు

**డీఎస్సీ పై తప్పుడు ఆరోపణలు :** డీఎస్సీ నిర్వహించి ఏడాది అవుతోందని, డీఎస్సీని ఆపాలని గొడ్డలి పార్టీ ఎన్ని కేసులు వేసిన వాటిని జయించి యువతకు ఇచ్చిన మాట ప్రకారం 16 వేల టీచర్ ఉద్యోగాలు కల్పించామని మంత్రి సవిత తెలిపారు. ఏడాది తరవాత ఇప్పుడు అవినీతి జరిగిందంటూ ఆరోపణలు చేసి అభ్యర్థులను తీవ్రంగా అవమానిస్తున్నారని జగన్ పై మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో యువతకు భరోసా, మహిళలకు భద్రత కల్పిస్తున్నామన్నారు. డీఎస్సీ సృష్టికర్త చంద్రబాబు నాయుడేనని, 1995, 1996,1998, 2000, 2018, 2025లో అనేక డీఎస్సీలు విజయవంతంగా నిర్వహించి రెండు లక్షలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసిన చరిత్ర ఆయనదేనని అన్నారు. జగన్ హయంలో ఒక్క టీచర్ పోస్టు అయినా భర్తీ చేశారా..? అని నిలదీశారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి వారిని నిలువు మోసం చేశారని మండిపడ్డారు. టీచర్లను వైన్ షాపుల దగ్గర కాపలా పెట్టిన నీచ చరిత్ర జగన్ దన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మంత్రి నారా లోకేశ్ ప్రకటించడంతో ప్రజల్లో విశేష స్పందన వస్తోందన్నారు. ప్రజల ఆలోచనను డైవర్ట్ చేయడానికే ఇప్పుడు డీఎస్సీలో అక్రమాలు అంటు దొంగ నాటకాలు ఆడుతున్నారని జగన్ పై మంత్రి సవిత తీవ్రంగా మండిపడ్డారు.

**రోజుకో డ్రామా.. పూటకో నాటకం.. :** కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత మూడు ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. భోగాపురం విమానాశ్రయం పూర్తి చేశామని, త్వరలోనే ఎయిర్ పోర్టును ప్రారంభిస్తామని వెల్లడించారు. రాయలసీమలో లక్ష కోట్ల రూపాయలతో హార్టి కల్చర్ హబ్ డెవలప్ చేస్తున్నామన్నారు. వైసీపీని ప్రజలు మరిచిపోతున్నారని, అందుకే ఇలా రోజుకో డ్రామా, పూటకో నాటకంతో జగన్ ముందుకొస్తున్నారని ఎద్దేవా చేశారు. ముందుకు వస్తున్నారు. తండ్రి మరణం నుంచి వివేక హత్య వరకు అనేక డ్రామాలు సృష్టించారన్నారు. నంద్యాలలో గొడ్డలి పార్టీ వాళ్లే వైఎస్సార్ విగ్రహం పగలకొట్టి అది తమ పార్టీపై నెట్టాలని చూశారన్నారు. కడపలో పెద్ద దస్తగిరిని ఎవరు హత్య చేశారో రాష్ట్రప్రజలకు తెలుసన్నారు. పార్టీలు, రాజకీయాలకతీతంగా కూటమి పాలన సాగుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు చాలా తెలివైన వారని, అవినీతికి, అభివృద్ధికి స్పష్టమైన తేడాను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. 2029 ఎన్నిలోనూ కూటమి పార్టీలకే మరోసారి పట్టం కడతారని మంత్రి సవిత ధీమా వ్యక్తం చేశారు.

## అమరావతిని అంతర్జాతీయ చదరంగ కేంద్రంగా తీర్చిదిద్దాలి




- వీఐటీ-ఏపీ అంతర్జాతీయ చదరంగ ఉత్సవంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**అమరావతి విజయవాడ(జర్నలిస్ట్ ఫైల్) :** అమరావతిలో నిర్వహిస్తున్న వీఐటీ–ఏపీ ఆమరావతి తొలి అంతర్జాతీయ చదరంగ ఉత్సవం--2026 కార్యక్రమంలో రాష్ట్ర యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీఐటీ–ఏపీ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో మంత్రి మొక్క నాటారు.

అనంతరం చిన్నారితో కలిసి మంత్రి చదరంగం ఆడి సందడి చేశారు. చదరంగం ద్వారా యువతలో మేధో వికాసం, క్రమశిక్షణ, నిర్ణయాత్మక సామర్థ్యాలు పెంపొందుతాయని మంత్రి తెలిపారు.


వీఐటీ–ఏపీ విశ్వవిద్యాలయం, ఆంధ్ర చెస్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ చదరంగ ఉత్సవం రాష్ట్ర క్రీడా రంగానికి గర్వకారణమని మంత్రి పేర్కొన్నారు. దేశ, విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనడం ద్వారా అమరావతికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని అన్నారు.

అంతర్జాతీయ స్థాయి చదరంగ పోటీలు యువ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి ప్రపంచ వేదికలపై రాణించే అవకాశాలను కల్పిస్తాయని తెలిపారు. అమరావతిని అంతర్జాతీయ చదరంగ కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు.

రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి, ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. కార్యక్రమ విజయవంతానికి సహకరించిన స్వచ్ఛంద సేవకులకు మంత్రి ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్ర చెస్ అసోసియేషన్ చైర్మన్ కె.వి. శర్మ, అధ్యక్షులు ఏ. సురేష్, కార్యదర్శి కె. జగదీష్, ఖాదర్ పాషా, పలువురు చదరంగ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి ఘన స్వాగతం



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :** జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు జిల్లా కలెక్టర్ సి. యం. సాయి కాంత్ వర్మ ఘన స్వాగతం పలికారు ఆసుపత్రి ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రికి అచ్చట ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద జిల్లా కలెక్టర్ పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.

## అగ్నిబాధితులకు చేయూత



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్) :** సమత ఫ్రెండ్స్ అధ్యక్షుడు గుమ్మడి వెంకట నారాయణ ఆధ్వర్యంలో ఇటీవల అంగలకుదురు లో జరిగిన అగ్ని ప్రమాదంలో పూర్తిగా నష్టపోయిన మూడు బాధిత కుటుంబాలకు రైస్ కుక్కర్ మరియు రైస్, కూరగాయలను అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వెంకటనారాయణ మాట్లాడుతూ సమతా ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో జువాది శివ నాగ వరప్రసాద్ బ్రదర్స్, రఫీ, అప్పారావు, వీరవల్లి మురళి, కనగాల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారిమఠం వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్ ):** బ్రహ్మంగారి మఠం మండలంలో పాత్రికేయులుగా నిర్వహిస్తున్న వారితో బుధవారం స్థానిక వీరబ్రహ్మేంద్ర పార్క్ నందు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . అట్టి సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది . అధ్యక్షునిగా సారే రామానాయుడు ప్రధాన కార్యదర్శిగా పత్తి సురేష్ గుప్తా ఉపాధ్యక్షులుగా గగ్గెర వెంకటసుబ్బయ్య కోశాధికారి గా హృదయనాథ్ సంయుక్త కార్యదర్శిగా జి విజయచంద్ర లుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కి గౌరవ అధ్యక్షులుగా సీనియర్స్ గా ఉన్నటువంటి తిప్పన మాధవ నాయుడు ఈవీ రమణారెడ్డి లుగా పేర్లు ఖరారు చేసారు. ఈ సమావేశంలో మండలంలో పనిచేస్తున్న పాత్రికేయ మిత్రులు పాల్గొనడం జరిగింది.

## యోగ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :** అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి. యం. సాయి కాంత్ వర్మ పిలుపునిచ్చారు. యోగాంధ్ర – 2026 పై కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగా ఫర్ హెల్తీ ఏజింగ్ నినాదంతో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరుగుతాయని చెప్పారు.

25 వేల మందితో వెస్టర్న్ బై పాస్ మీద యోగాంధ్ర కార్యక్రమం జూన్ 21వ తేదీన నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వెస్టర్న్ బై పాస్ మొత్తం 3.10 కిలో మీటర్ల నిడివి ఉంటుందన్నారు. సాధ్యమైనంత వరకు ఎక్కువ మంది ఇందులో పాల్గొనాలని, యోగాపై ఆసక్తి ఉన్నవారు, ఇప్పటికే యోగా ఆచరిస్తున్నవారు భాగస్వామ్యం అయితే ఒకే రీతిలో యోగ భంగిమలు ఆచరించుటకు అవకాశం ఉంటుందని అన్నారు. జూన్ 7 నుంచి 20వ తేదీ వరకు వివిధ ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో ఉండవల్లి గుహలు, మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వంటి ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. జూన్ 7 నుంచి 9వ తేదీ వరకు గ్రామ/వార్డు స్థాయిలోనూ, జూన్ 10 నుంచి 12వ తేదీ వరకు మండల స్థాయిలోనూ, జూన్ 14 నుంచి 16వ తేదీ వరకు జిల్లా స్థాయిలో పోటీలు ఉంటాయని వివరించారు. జూన్ 18 నుంచి 20వ తేదీ వరకు రాష్ట్ర స్థాయిలో పోటీలు జరుగుతాయని తెలిపారు. వీటిని సమన్వయంతో చేపట్టి విజయవంతం చేయాలని కోరారు.

అంతకముందు జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ, పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ వెస్టర్న్ బై పాస్ ను పరిశీలించారు.

ఈ సమావేశంలో గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె. మయూర్ అశోక్, రెవిన్యూ డివిజనల్ అధికారి కె. శ్రీనివాస రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి. జ్యోతి బసు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, డి. ఆర్. డి. ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి. విజయ లక్ష్మి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి జె. పద్మ, ప్రాంతీయ పర్యవేక్షక అధికారి జి. సునీత, డిగ్రీ కళాశాలల ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కళావతి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : కమిషనర్ మయూర్ అశోక్




**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :** పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని నగర కమిషనర్ కే. మయూర్ అశోక్ అన్నారు. జూన్ 5 పర్యావరణ దినోత్సవం సందర్భంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మరియు హార్ట్ ఫుల్ సెంటర్ వారి ఆధ్వర్యంలో పాటిబండ్ల సీతారామయ్య స్కూల్ నుండి తారకరామ నగర్ వరకు ప్రజల అవగాహన కొరకు ఏర్పాటు చేసిన సైకిల్ ర్యాలీని నగర కమిషనర్ జెండా ఊపి ప్రారంభించి, ప్రజలు విద్యార్థులతో కలిసి సైక్లింగ్ చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా గ్రీన్ ఎమిషన్స్ (కర్బన వాయువులు) అధికమౌతున్న నేటి తరుణంలో భవిష్యత్ ను కాపాడుకోవాలంటే మనం పర్యావరణ అనుకూలమైన సైకిల్ వాడకాన్ని ప్రజా రవాణా వ్యవస్థగా మేరుగుపరచుకోవాల్సిన అవసరమెంతైనా ఉందన్నారు. గుంటూరు నగరాన్ని పరిశుభ్రమైన కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రజలు ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించి, పర్యావరణానికి అనుకూలమైన అలవాట్లను అలవరచుకోవాలని తెలిపారు. సైకిల్ వినియోగం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని, ఇంధన వినియోగం తగ్గి వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించడంలో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అనేక దేశాల్లో సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక సైక్లింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేస్తున్నారని, అదే దిశగా గుంటూరు నగరంలో కూడా సైక్లింగ్ ట్రాక్ లను ఏర్పాటు చేయడానికి ఆలోచనలు చేస్తామన్నారు.

సదరు కార్యక్రమంలో డిప్యూటి కమిషనర్ సి. హెచ్ శ్రీనివాస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈ. ఈ నజీనా బేగం, హార్ట్ ఫుల్ సెంటర్ రీజినల్ కో ఆర్డినేటర్ రామచంద్ర రావు, ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ కో ఆర్డినేటర్ తిరుపతి రెడ్డి, యన్. యస్. యస్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ జే. సుదీర్, ఐ. టి. సి నారాయణ, యస్. యస్ సోమశేఖర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, విద్యార్థులు, సీనియర్ సిటిజెన్స్, ప్రజలు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటుకు సమగ్ర నివేదిక రూపొందించాలి



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :** గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థను(యు. జి. డి) పక్కాగా ఏర్పాటు చేయుటకు డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ (డి. పి. ఆర్) తయారు చేయాలని జిల్లా కలెక్టర్ మరియు గుంటూరు నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారి సి. యం. సాయి కాంత్ వర్మ జిఎంసి అధికారులను ఆదేశించారు. గుంటూరు పట్టణంలో యు. జి. డి, నిరంతర నీటి సరఫరా, సుందరమైన కూడళ్లు, పార్క్ ఏర్పాటు, పి. వి. ఎన్ నాయుడు మార్కెట్ పునర్నిర్మాణ పనులుపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిఎంసి అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణానికి యు. జి. డి వ్యవస్థ పక్కాగా ఉండాలన్నారు. ఇందుకు ఇప్పటికే పూర్తి అయిన భాగంతో పాటు ఇంకా పూర్తి చేయాల్సిన భాగంపై స్పష్టమైన విశ్లేషణ చేసి డి. పి. ఆర్ లు తయారు చేయాలని సూచించారు. నగర పాలక సంస్థ పరిధిలో జోన్లవారీగా ఎస్. టి. పి (సేవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్) లను ఏర్పాటును కూడా ఇందులో చేర్చాలని అన్నారు. పి. వి. ఎన్ నాయుడు మార్కెట్ పునర్నిర్మాణ పనుల లాభదాయకతపై స్పష్టమైన విశ్లేషణ చేయాలని ఆదేశించారు.

**నిరంతర నీటి సరఫరా వ్యవస్థను పరిశీలించాలి**

గుంటూరు పట్టణంలో ఉన్న అన్ని గృహాలకు నిరంతర నీటి సరఫరా అవకాశాలు పరిశీలించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. నీటి సరఫరా వ్యవస్థ పటిష్టంగా ఉండాలని, ఎక్కడా అతిసార వ్యాధి వంటి అంశాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**8 జంక్షన్ లు ఆధునీకరణ**

పట్టణంలో 8 జంక్షన్ లు ఆధునీకరణకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. అందుకు అవసరమైన మోడల్ లను పరిశీలించారు. హిందూ కాలేజీ కూడలి, బి. ఆర్ నాయుడు మార్కెట్ కూడలి, జిన్నా టవర్ జంక్షన్, కలెక్టర్ కార్యాలయం కూడలి, మూడు బొమ్మల జంక్షన్, చుట్టుగుంట జంక్షన్, మెడికల్ క్లబ్ జంక్షన్ ల సుందరీకరణకు అవసరమగు సూచనలు, సలహాలు ఇచ్చారు.

ఈ సమావేశంలో గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె. మయూర్ అశోక్, సిటి ప్లానర్ రాంబాబు, ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఏ. పి. యు. ఐ. ఏ. ఎం. ఎల్ ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 5న పర్యావరణ పరిరక్షణకు బీజేపీ ఆధ్వర్యంలో 'సంకల్పం'



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో "సంకల్పం" పేరుతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ నెల 5న ఉదయం 10.30 గంటలకు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఈ కార్యక్రమం జరగనుంది.

ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచడం, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, హరిత వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సమావేశంలో గ్రీన్ కవర్ పెంపు, పర్యావరణ రక్షణకు తీసుకోవాల్సిన చర్యలు, వివిధ సేవా సంస్థల భాగస్వామ్యం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించనున్నారు.

పర్యావరణ పరిరక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని అన్ని వర్గాలు భాగస్వాములై కృషి చేయాల్సిన అవసరం ఉందని సమావేశం ద్వారా సందేశం ఇవ్వనున్నారు. ప్రకృతి సంరక్షణపై ప్రజల్లో బాధ్యతా భావాన్ని పెంపొందించడం, పచ్చదనం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలనే పిలుపునివ్వనున్నారు.

భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు పర్యావరణ పరిరక్షణను సామాజిక ఉద్యమంగా మార్చే దిశగా ఈ సమావేశం కీలకంగా నిలవనుందని బీజేపీ వర్గాలు వెల్లడించాయి.

## ఆర్టీసీలో విద్యుత్ బస్సులను ప్రైవేట్ ఆపరేటర్లకు అప్పగించే విధానం విరమించుకోవాలి

- జూన్ 8న ఉద్యోగ సంఘాల సంయుక్త సమావేశం

**విజయవాడ(జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ పిటిడి(ఆర్టీసీ)లో విద్యుత్ బస్సులను ప్రైవేట్ ఆపరేటర్ల ద్వారా నడిపించే విధానాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేశాయి. విద్యుత్ బస్సుల కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం వినియోగించుకొని ఆర్టీసీ సిబ్బందితోనే బస్సులను నిర్వహించాలని కోరాయి. ఈ అంశాలతో పాటు ఆర్టీసీలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు, స్త్రీ శక్తి పథకం అమలుతో ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చించేందుకు జూన్ 8న విజయవాడలో ఆర్టీసీ ఉద్యోగ సంఘాల సంయుక్త సమావేశం నిర్వహించనున్నట్లు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్, ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు తెలిపారు.

విద్యుత్ బస్సులతో పాటు ఆర్టీసీ డిపోల విలువైన స్థలాలను కూడా ప్రైవేట్ ఆపరేటర్లకు లీజు పేరుతో అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఉద్యోగ సంఘాలు ఆరోపించాయి. దీనిని అడ్డుకునేందుకు ఆర్టీసీలోని అన్ని ఉద్యోగ సంఘాలను కలుపుకొని జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసి ఐక్య ఉద్యమాలు నిర్వహించాలనే ఉద్దేశంతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించాయి. ఆర్టీసీ దశాబ్దాలుగా ప్రభుత్వ రంగ సంస్థగా లక్షలాది మంది ప్రజలకు రవాణా సేవలు అందిస్తోందని, సంస్థను మరింత బలోపేతం చేయాల్సిన సమయంలో ప్రైవేటీకరణకు దారితీసే నిర్ణయాలు ఉద్యోగుల్లో ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.

ప్రైవేట్ సంస్థల ద్వారా విద్యుత్ బస్సుల నిర్వహణ చేపట్టడం వల్ల సంస్థ భవిష్యత్తు, ఉద్యోగుల భద్రతపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. జూన్ 8 సమావేశంలో అన్ని సంఘాల అభిప్రాయాలను తీసుకుని సంస్థ పరిరక్షణ, ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఉమ్మడి కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ప్రైవేట్ బస్సుల విధానం వల్ల ఆర్టీసీపై పడే ప్రభావం, ఉద్యోగ భద్రత, ప్రజా రవాణా భవిష్యత్తు, సంస్థ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక
చందాదారులుగా చేరాలని
అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

# ప్రతిష్టాత్మకంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం


- జిల్లాకో ప్రత్యేక థీమ్... టూరిజం ప్రాంతాల వేదికగా యోగా డే
- జూన్ 7 నుంచి 20 వరకు రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు-యోగా నెలగా జూన్
- పవన్ కళ్యాణ్ పై తెలంగాణ నేతల వ్యాఖ్యలు సరి కావు
- తమిళనాడుతో నాతో సహా వివిధ రాష్ట్రాల నేతలు ప్రచారం చేయలేదా..?
- ఏ ప్రాంతానికి ఎవరేం చేశారో ప్రజలకు తెలుసు
- డీఎస్సీ నిర్వహణ అనేది టీడీపీ బ్రాండ్
- మంచి పనులపై బురద జల్లడమే కొందరు పనిగా పెట్టుకున్నారు
- మీడియా కాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ప్రతిష్టాత్మకంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. కోటి మందితో ఈ నెల 21వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా యోగా డే నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర-2026 కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. యోగాంధ్ర-2026 కార్యక్రమం నిర్వహణపై సీఎం చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టబోయే కార్యక్రమాలను ముఖ్యమంత్రి మీడియా సమావేశంలో వివరించారు. అలాగే ఇటీవల జరుగుతున్న పరిణామాల పైనా మీడియా అడిగిన ప్రశ్నలకు స్పందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన జీవన విధానం యోగా. జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడి, ఆందోళనలు, అనారోగ్య సమస్యలకు యోగా బెస్ట్ మెడిసిన్. శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక వికాసాన్ని అందించే సమగ్ర ఆరోగ్య సాధన యోగా. యోగాను మన జీవన విధానంలో భాగం చేసేందుకు యోగాంధ్ర ద్వారా ప్రయత్నిస్తున్నాం. ఈ ఏడాది కూడా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని 'యోగాంధ్ర-2026' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా కోటి మందిని భాగస్వామ్యం చేయడమే లక్ష్యం. ఈ ఏడాది 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ థీమ్ Yoga for Healthy Aging. వృద్ధాప్యంలోనూ ఆరోగ్యంగా జీవించేందుకు యోగాను అనుసరించాలని చెప్పడమే థీమ్ ఉద్దేశం. ఇది ఒక్కరోజు కార్యక్రమం కాదు. ప్రతి ఇంట్లో, ప్రతి వ్యక్తి నిత్య సాధనగా అలవాటు చేసుకోవాలి. ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి యోగా ఒక శక్తివంతమైన ఉద్యమంగా మారాలి. ఈసారి యోగాంధ్ర 2026ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం. గతేడాది స్ఫూర్తిని కొనసాగించాలి. జూన్ 7 నుంచి 20 వరకు 14 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తాం. అమరావతిలో జరిగే ప్రధాన కార్యక్రమంలో కృష్ణానది వెస్ట్ బైపాస్ వంతెనపై 25 వేల మందితో యోగా ప్రదర్శన నిర్వహిస్తాం. ప్రతి జిల్లాకు ప్రత్యేక థీమ్ నిర్ణయించాం. ఎన్‌టీఆర్ జిల్లాలో పోలీసు సిబ్బంది, కోనసీమలో రైతులు వంటి ప్రత్యేక వర్గాలతో కార్యక్రమాలు నిర్వహిస్తాం. ప్రతి జిల్లా కేంద్రంలో 2 వేల నుంచి 3 వేల మంది పాల్గొనే కార్యక్రమాలు నిర్వహిస్తాం. రాష్ట్రంలోని 56 ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లోనూ ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహించి యోగా-టూరిజాన్ని ప్రోత్సహిస్తాం. ఉండవల్లి గుహలు, శ్రీశైలం వంటి చారిత్రక ప్రాంతాలు వేదికలుగా ఈ యోగా కార్యక్రమం చేపడుతున్నాం."అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**విద్యాభ్యాసంతో పాటు యోగాభ్యాసానికి ప్రాధాన్యత :** "యువతలో, మహిళల్లో, విద్యార్థుల్లో యోగా పట్ల ఆసక్తి పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాం. స్వర్ణాంధ్ర-2047 విజన్‌లో భాగంగా యోగాను ప్రజారోగ్య ఉద్యమంగా తీర్చిదిద్దుతున్నాం. రాష్ట్రంలో 10 లక్షల మంది సర్టిఫైడ్ యోగా సాధకులను తయారు చేస్తాం. ప్రస్తుతం ఉన్న ట్రైనర్ల సంఖ్యను 2.50 లక్షలకు పెంచేందుకు కార్యాచరణ చేపట్టాం. యోగాంధ్ర-2026 విజయవంతం కోసం రూ. 10 కోట్ల ప్రత్యేక బడ్జెట్ కేటాయించాం. జిల్లా స్థాయి మౌలిక సదుపాయాలు, ప్రచారం, నిర్వహణ ఏర్పాట్లకు ఈ నిధులు వినియోగిస్తాం. అన్ని జిల్లాల కలెక్టర్లకు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేశాం. యోగాను ఒక్కరోజు కార్యక్రమంగా పరిమితం చేయకుండా 365 రోజుల ఉద్యమంగా కొనసాగిస్తాం. రాష్ట్రంలో ఒక కోటి మంది క్రమం తప్పకుండా యోగా చేసేలా చర్యలు తీసుకుంటాం. ఏపీ యోగా ప్రచార పరిషత్, సంజీవని యాప్, హ్యాబిల్డ్ వాట్సాప్



కమ్యూనిటీల ద్వారా నిరంతర శిక్షణ చేపడుతున్నాం. జూన్ నెల మొత్తాన్ని 'యోగా నెల'గా ప్రకటించాం. దీనిని సక్సెస్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు సాయం తీసుకుంటున్నాం. ప్రతి ఇంటికి యోగా చేరేలా మంతెన సత్యనారాయణ రాజు ప్రత్యేక వీడియోలు రూపొందించారు. సాధారణ యోగా ఆసనాలు, వ్యాధి నివారణ, రోజువారీ సాధన, యోగా సందేహాలకు సమాధానాలు వంటి అంశాలపై 168కు పైగా వీడియోలు అందుబాటులో ఉన్నాయి. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు, టీవీ ఛానళ్లు, కేబుల్ నెట్‌వర్క్‌ ఉచితంగా ప్రజలకు చేరువ చేయాలి. వాట్సాప్ నంబర్ 81424 04888కు 'ఎబ' అని మెసేజ్ పంపిస్తే యోగా వీడియోలు వస్తాయి. స్కూళ్లు, కాలేజీల్లో యోగాను చదువులో భాగం చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. చిన్నవయస్సు నుంచే యోగా అలవాటు చేయగలిగితే ఆరోగ్యవంతమైన తరాన్ని తీర్చిదిద్దగలం. యోగాంధ్ర-2026 కోసం యోగాంధ్ర పోర్టల్‌ను ప్రారంభించాం. yogandhra.ap.gov.in ద్వారా కార్యక్రమాల వివరాలు, వీడియోలు, నమోదు ప్రక్రియ తదితర సమాచారం అందుబాటులో ఉంటుంది. మహిళలు, విద్యార్థుల్లో యోగాపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నాం. ఈ కార్యక్రమాన్ని సంజీవని ప్రాజెక్టుకు కూడా లింక్ చేసేలా చర్యలు చేపడుతున్నాం. ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఇషా ఫౌండేషన్ సద్గురు జగ్గీ వాసుదేవ్, బ్రహ్మకుమారీస్, దాజీ, బాబా రామ్ దేవ్ లాంటి విశిష్ట వ్యక్తుల భాగస్వామ్యం తీసుకుంటున్నాం. ప్రకృతి ఆశ్రమం నిర్వహిస్తున్న మంతెన సత్యనారాయణ రాజు సేవలు కూడా వినియోగించుకుని యోగాను ఇంటిగ్రేట్ చేస్తాం.



మీడియా, సామాజిక మాధ్యమాల ద్వారా ఈ యోగా విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లేలా కార్యాచరణ చేపడుతున్నాం. గత ఏడాది యోగాంధ్ర కార్యక్రమంతో దేశం, ప్రపంచం మొత్తం మన వైపు చూసేలా చేశాం. విశాఖలో ప్రధాని మోదీ సమక్షంలో నిర్వహించిన యోగాంధ్రతో రికార్డులు సృష్టించాం. గతేడాది 2.44 కోట్ల మంది యోగాంధ్ర కార్యక్రమానికి పేర్లు నమోదు చేసుకున్నారు. 1.91 కోట్ల మందికి సర్టిఫికెట్లు అందించాం. 1.33 లక్షల వేదికలపై 1.53 లక్షల మంది ట్రైనర్లతో నిర్వహించాం. 2.18 కోట్ల మంది వెల్‌నెస్ సెంటర్లు, ఆయుష్ కేంద్రాల ద్వారా క్రమం తప్పకుండా యోగా చేస్తున్నారు. రెండు రాష్ట్రాల్లోని తెలుగు వారు ఉపయోగించుకునేలా యోగాంధ్ర పోర్టల్ ఏర్పాటు చేస్తున్నాం. నాణ్యమైన జీవనానికి యోగా మనకు వారసత్వంగా అందిన ఓ అమూల్యమైన సంపద... దానిని అంతా అందిపుచ్చుకోవాలి. ఏపీలో చేస్తున్న ప్రకృతి సేద్యానికి అంతర్జాతీయంగా గుర్తింపు వచ్చింది... ఈ విజ్ఞానాన్ని మనం ప్రపంచానికి అందించేలా చర్యలు చేపడుతున్నాం."అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టడం ఇప్పుడు సాధ్యం కాదు :** "తెలంగాణలో పవన్ కళ్యాణ్ పై చేసిన వ్యాఖ్యలు సరికాదు. ఇలాంటివి మాట్లాడి లేనిపోని సమస్యలు సృష్టించకూడదు. విభజన జరిగి 12 ఏళ్లు అయ్యింది. రెండు రాష్ట్రాలుగా విడిపోయాం. తెలంగాణలోని కొందరు నాయకులు ఇప్పుడు మాట్లాడి విద్వేషాలు రెచ్చగొట్టలేరు. ఏ ప్రాంతానికి ఎవరేం చేశారో ప్రజలకు తెలుసు. తెలంగాణలోని కొందరు నాయకులు అనవసర అంశాలు మాట్లాడుతున్నారు. నేను తమిళనాడులో ఎన్నికల ప్రచారం చేశాను. తమిళనాడుకు కర్నాటకతో సహా వివిధ ప్రాంతాలకు చెందిన వారు... జాతీయ స్థాయి నేతలు వచ్చారు. కర్నాటక నుంచి డీకే శివకుమార్ కూడా వచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీతో పాటు బీఆర్ఎస్ ఉంది. బీఆర్ఎస్ నేషనల్ పార్టీ అని ఆంధ్రప్రదేశ్ లో కూడా ఆ పార్టీ శాఖను పెట్టారు. విస్తరిస్తాం అన్నారు. మరి ఇప్పుడు ఎందుకు ఇలా మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదు. ఇది కరెక్ట్ కాదు. అమెరికాలో, ఆస్ట్రేలియాలో, యూకేలో తెలుగువాళ్లు రాజ్యాంగ పదవుల్లో ఉన్నారు. ప్రపంచంలో అన్ని దేశాల్లో మన వాళ్లు పదవులు చేపడుతున్నారు. అక్కడ ఉండే రాజ్యాంగం ప్రకారం పని చేస్తున్నారు. ప్రజలకు ఎవరు మంచిగా సేవలందిస్తారో... వాళ్లు ఆయా ప్రాంతాల్లో నాయకులు అవుతున్నారు. అభివృద్ధిలో, ప్రజా సేవలో పోటీ పడాలి. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి. ప్రజలకు మంచి చేయటంలో పోటీ పడాలి తప్ప... ప్రజల మధ్య విభేధాలు తేవటం సరికాదు. రెండు ప్రాంతాల్లోనూ అభివృద్ధి జరగాలి. అనసవరంగా వివాదాలు సృష్టించటం ఎవరికీ మంచిది కాదు."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**బాగు చేస్తుంటే బురద జల్లుతారు... ఇదీ గొడ్డలి పార్టీ నైజం :** "గొడ్డలి పార్టీకి విమర్శలు, విధ్వంసం తప్ప ఏమీ చేతకాదు. ఆరోగ్యకరమైన రాజకీయాలు చేయలేని వారిని ప్రజలు బహిష్కరించాలి. అసత్యాన్ని పదేపదే చెబితే ప్రజలు విశ్వసిస్తారని కొందరు అనుకుంటున్నారు. డీఎస్సీ ద్వారా ఉద్యోగాల నియామకానికి టీడీపీ ఓ బ్రాండ్. ఎన్నికల్లో ప్రకటించి అధికారంలోకి రాగానే మొదటి సంతకం చేసి అత్యంత కట్టుదిట్టంగా నియామకాలు చేపట్టాం. స్పోర్ట్స్ కోటాలో అక్రమాలు అంటున్నారు. కానీ వారికి క్రీడల్లో ఏమేమి ఉన్నాయో కూడా తెలీకుండా మాట్లాడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన కేటగిరీల ఆధారంగా స్పోర్ట్స్ కోటాలో నియామకాలు జరిగాయి. వాళ్ల పేటీఎం బ్యాచ్ ల ద్వారా లేని పోని దుష్ప్రచారం చేస్తున్నారు.

కొందరు చేస్తున్న దద్దమ్మ పనులకు ప్రజలు ఇబ్బందులు పడాలా...? పారదర్శకంగా చేసిన నియామకాలపై లేనిపోని దుష్ప్రచారం చేస్తున్నారు. బాధ్యత కలిగిన రాజకీయ పార్టీగా అధ్యయనం చేసి ఆ తర్వాతే మాట్లాడాలి. సాక్ష్యాలు, నిజాలతో అసెంబ్లీలో గట్టిగా పోరాడిన ఘటనలు ఉన్నాయి. కొందరు ఏదేదో మాట్లాడేసి బురద చల్లుతామంటే ఎవరు విశ్వసిస్తారు..? యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణ కోసం రూ. 10 కోట్లు బడ్జెట్ కేటాయించాం.

దీనిపైనా విమర్శలు చేయటం ఏమిటి..? ప్రభుత్వం చేస్తున్న ప్రతి మంచి పనిని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు. దీనికి ప్రజల్లో చైతన్యం తీసుకురావటం తప్ప మరోమార్గం లేదు."అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

## బీజేపీ ఆశయాలను ప్రతి ఇంటికి చేరవేయాలి




- ప్రశిక్షణ వర్గ్‌లో రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ పిలుపు

**అన్నమయ్య జిల్లా, (జర్నలిస్ట్ ఫైల్) :** పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్--2026లో భాగంగా అన్నమయ్య జిల్లాలో నిర్వహించిన ప్రశిక్షణ వర్గ్ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సైద్ధాంతిక పునాదులను మరింత బలోపేతం చేసుకుంటూ, సేవాభావం, సమర్పణ, క్రమశిక్షణతో ప్రజల్లోకి వెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ ఆశయాలు, విధానాలను ప్రతి ఇంటికి చేరేలా కృషి చేయాలని సూచించారు.

దేశ అభివృద్ధి, సమాజ శ్రేయస్సే భారతీయ జనతా పార్టీ లక్ష్యమని పేర్కొన్న ఆయన, ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని అన్నారు. ప్రశిక్షణ కార్యక్రమాలు కార్యకర్తల్లో నాయకత్వ లక్షణాలు, పార్టీ సిద్ధాంతాలపై అవగాహన పెంచేందుకు దోహదపడతాయని తెలిపారు. ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగిస్తూ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, జిల్లాస్థాయి ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టెట్‌కు ముందు నియమితులైన ఉపాధ్యాయులకు మినహాయింపు కల్పించాలి

- పార్లమెంట్‌లో చట్ట సవరణకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలి: వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** టెట్ చట్టం అమల్లోకి రాకముందే నియమితులై, 20 నుంచి 30 ఏళ్లుగా విద్యా సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను మళ్లీ టెట్ పరీక్ష రాయాలని కోరడం ఉపాధ్యాయ సమాజాన్ని అవమానించడమేనని వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కేశవరపు జాలి రెడ్డి, షేక్ జంషీద్ పేర్కొన్నారు. సుదీర్ఘ సేవానుభవం, ప్రతిభ, అంకితభావాన్ని పక్కన పెట్టి అర్హత పరీక్షల ముందు నిలబెట్టడం సరికాదన్నారు.

టెట్ అమలుకు ముందే నియమితులైన ఉపాధ్యాయులకు మినహాయింపు కల్పించేలా పార్లమెంట్‌లో చట్ట సవరణకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. మెగా డీఎస్సీలో టెట్ అర్హత లేకుండానే నియామకాలు చేసిన ప్రభుత్వం, దశాబ్దాలుగా సేవలందిస్తున్న ఉపాధ్యాయులకు మాత్రం టెట్ తప్పనిసరి చేయడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఆరోపించారు.

తెలంగాణ తరహాలో ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక టెట్ నిర్వహించి, అన్ని కేటగిరీలకు 40 శాతం మార్కులను కనీస అర్హతగా నిర్ణయించాలని వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్ కోరింది. గురువుల సేవానుభవాన్ని గౌరవించే విధంగా ప్రత్యేక విధానం తీసుకురావాలని, ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# గోదావరి పుష్కరాలకు వైద్య సన్నద్ధత

- పుష్కరాల్లో వైద్య సదుపాయాల ఏర్పాట్లపై మంత్రి సత్యకుమార్ ప్రత్యేక దృష్టి
- పుష్కరాల కోసం రూ.5.63 కోట్లతో 3 స్థానిక ప్రభుత్వాసుపత్రుల అభివృద్ధి
- కొవ్వూరు, నిడదవోలు, మండపేట ఆసుపత్రుల్లో అదనపు సౌకర్యాలు
- ఆమోదించిన వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** గోదావరి పుష్కరాల్లో భారీ స్థాయిలో పాల్గొనే ప్రజల వైద్యావసరాల నిమిత్తం స్థానికంగా ఉన్న 3 సెకండరీ ఆసుపత్రులను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ దిశగా కొవ్వూరు లోని ప్రాంతీయ ఆసుపత్రి, నిడదవోలు మరియు మండపేటలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో అదనపు నిర్మాణాలు, సౌకర్యాల కోసం రూ. 5.63 కోట్ల వ్యయంతో ప్రణాళికను వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ బుధవారంనాడు ఆమోదించారు.

పుష్కరాల్లో పవిత్ర స్నానాలు చేసేందుకు భారీగా రానున్న ప్రజల అవసరాల మేరకు ఈ మూడు ఆసుపత్రులను తగు రీతిన అభివృద్ధి చేయాలని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ చేసిన విన్నపంపై ఉన్నతాధికారులతో చర్చించిన మంత్రి సత్యకుమార్ యాదవ్ వివిధ ప్రతిపాదనలకు సమ్మతి తెలిపారు.

**ఆసుపత్రులవారీగా అభివృద్ధి పనులు**

మండపేట సీహెచ్‌సీ అభివృద్ధి కోసం రూ. 3.75 కోట్లతో పలు పనులు చేపట్టనున్నారు. ప్రస్తుతం 30 పడకలతో నడుస్తున్న ఈ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసే పనిలో భాగంగా రానున్న పుష్కరాల సందర్భంగా అవసరమైన చర్యల్ని చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే వి.జోగేశ్వరరావు సూచించారు. ఇందులో భాగంగా ఆసుపత్రి భవన రెండవ ఫ్లోర్ నిర్మాణ పనుల్ని పూర్తి చేయడంతో పాటు అనుబంధ నిర్మాణాలు, సౌకర్యాలను ఏర్పాటు చేస్తారు.

నిడదవోలు సీహెచ్‌సీకి సంబంధించి రూ. 1 కోటి ఖర్చుతో అదనపు ఓపీ కన్సల్టేషన్ గదులు, 8 టాయిలెట్లు, 270 మీటర్ల మేరకు ప్రహరీ గోడ నిర్మాణం. సీసీ రోడ్ల నిర్మాణం, జనరేటర్, బోర్‌వెల్ ఏర్పాటు, వైద్య పరికరాలు మరియు ఫర్నీచర్ కొనుగోలు, నీరు మరియు విద్యుత్ సరఫరాలకు సంబంధించి పనులు చేపడతారు.




కొవ్వూరు ప్రభుత్వాసుపత్రిలో రూ. 88 లక్షల ఖర్చుతో దెబ్బతిన్న ఫ్లోరింగ్ మార్పిడి పనులు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, పైకప్పు మరమ్మతులు, ఆసుపత్రి భవనానికి రంగులు వేయడం, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ మరియు జనరేటర్ ఏర్పాటు, బాత్రూరూంలకు మరమ్మతులు మరియు కొత్తవాటి నిర్మాణం, ఎలక్ట్రికల్ వైరింగ్ పనులు చేపడతారు. పవిత్ర గోదావరి పుష్కరాలు 26-06-2027 నుంచి 07-07-2027 దాకా 12 రోజుల పాటు సాగుతాయి.

# తోతపూరి మామిడి రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- రైతులకు న్యాయమైన ధర లభించేలా, నిరంతర కొనుగోళ్లకు అన్ని చర్యలు తీసుకుంటాం
- నాణ్యమైన ప్రతి పండును కొనుగోలు చేస్తాం.. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- రైతుల నుంచే నేరుగా కొనుగోళ్లు చేయాలని ప్రాసెసింగ్ యూనిట్లను ఆదేశించిన మంత్రి అచ్చెన్నాయుడు
- తోతపూరి పరిస్థితులపై పల్ప్ పరిశ్రమలు, బాట్లింగ్ కంపెనీలతో మంత్రి అచ్చెన్న సమీక్ష

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** తోతపూరి మామిడి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులకు న్యాయమైన ధర లభించేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. తోతపూరి మామిడి ప్రస్తుత సీజన్ పరిస్థితులు, మామిడి గుజ్జు (పల్ప్) ప్రాసెసింగ్, కొనుగోలు ఏర్పాట్లపై బుధవారం వర్చువల్ విధానంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో విజయవాడలోని క్యాంప్ కార్యాలయం నుండి మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సుమారు 78 వేల హెక్టార్లలో తోతపూరి సాగు జరుగుతోందని, ఈ పంటపై వేలాది మంది రైతుల జీవనోపాధి ఆధారపడి ఉందన్నారు. వాతావరణ పరిస్థితుల ప్రభావంతో ఈ ఏడాది కొంత మేర దిగుబడి తగ్గే అవకాశం ఉన్నప్పటికీ, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందన్నారు.

గత సీజన్‌లో కోకాకోలా, పార్లే, పెప్సీ వంటి ప్రముఖ



పానీయాల సంస్థలు పెద్ద ఎత్తున మామిడి పల్ప్ కొనుగోలు చేయడం ద్వారా రైతులకు మేలు జరిగిందని మంత్రి అభినందించారు. ఈ ఏడాది కూడా గత సంవత్సరం మాదిరిగానే కొనుగోలు ఆర్డర్లు ఇవ్వాలని ఆయా సంస్థలను కోరారు. మామిడి పల్ప్ ప్రాసెసింగ్ యూనిట్లు వ్యాపారుల ద్వారా కాకుండా నేరుగా రైతుల నుంచే పండ్లను కొనుగోలు చేయాలని మంత్రి స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తోతపూరి పండ్ల కొనుగోలు విషయంలో రైతుల్లో ఎలాంటి అపోహలు, ఆందోళనలు లేకుండా అధికారులు, సిబ్బంది విస్తృత ప్రచారం చేపట్టాలని మంత్రి సూచించారు. పూర్తిగా పరిపక్వత చెందిన నాణ్యమైన ప్రతి పండును కొనుగోలు చేస్తామని, చివరి పండు వరకు రైతులకు మార్కెట్ సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పండ్ల నాణ్యత మెరుగుదలకు తోడ్పడే ఫ్రూట్ కవర్ల వినియోగాన్ని విస్తృత స్థాయిలో ప్రోత్సహించాలని తెలిపారు.

ఒకేసారి కోతలు చేపట్టడం వల్ల మార్కెట్‌పై ఒత్తిడి పెరిగి ధరలు తగ్గే అవకాశం ఉంటుందని, అందువల్ల దశలవారీగా కోతలు చేపట్టేలా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా అధికారులకు మంత్రి సూచించారు. దీనివల్ల నాణ్యత మెరుగుపడటంతో పాటు రైతులకు మెరుగైన ధర లభిస్తుందని తెలిపారు. తమిళనాడులోని కృష్ణగిరి మార్కెట్‌లో తక్కువ ధరలు నమోదవుతున్న అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా పరిగణిస్తోందని మంత్రి తెలిపారు. ఈ సమస్య పరిష్కారం కోసం తమిళనాడు రాష్ట్ర అధికారులతో చర్చలు జరిపి, మూడు రాష్ట్రాల్లో (ఏపి, తమిళనాడు, కర్ణాటక) సమాన ధరల విధానం అమలుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రస్తుత సీజన్ ముగిసే వరకు జిల్లా యంత్రాంగం పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, కొనుగోళ్లలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. తోతపూరి మామిడి రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ కట్టుబాటుతో పనిచేస్తుందని, రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన ప్రతి చర్యను చేపడుతుందని మంత్రి అచ్చెన్నాయుడు పునరుద్ఘాటించారు.

**విలువ ఆధారిత ఉత్పత్తులపై దృష్టి పెట్టాలి :** ఆహార శుద్ధి పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ దశలవారీ కోతలు, పరిపక్వ పండ్ల కోతపై రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం పల్ప్ ఉత్పత్తికే పరిమితం కాకుండా, మామిడి ఆధారిత విలువ వృద్ధి ఉత్పత్తుల తయారీపై కూడా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మామిడి తొక్కలు, గింజల వ్యర్థాల నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ అంశాలపై సాంకేతిక అవగాహన కల్పించేందుకు మైసూరులోని సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసర్చ్ ఇన్స్టిట్యూట్ (జఖీ=×) సహకారంతో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆరెంజ్ కేటగిరీలో ఉన్న పల్ప్ పరిశ్రమలను గ్రీన్ కేటగిరీలోకి మార్చే అంశాన్ని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పరిశీలిస్తామని వెల్లడించారు.

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సుమారు 7.80 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి నమోదవుతుందని ఉద్యానవన శాఖ డైరెక్టర్ శ్రీనివాసులు వివరించారు. ఈ ఏడాది ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా 25 నుంచి 30 శాతం వరకు దిగుబడి తగ్గే అవకాశం ఉన్నప్పటికీ, ఇతర మామిడి రకాలతో పోలిస్తే తోతపూరి పరిస్థితి మెరుగ్గానే ఉందని పేర్కొన్నారు. జిల్లాలో ప్రస్తుతం 44 మామిడి ప్రాసెసింగ్ యూనిట్లు ఉండగా, వీటిలో 37 యూనిట్లు ఈ సీజన్‌లో కార్యకలాపాల్లో పాల్గొనే అవకాశం ఉందన్నారు. వీటి మొత్తం ప్రాసెసింగ్ సామర్థ్యం సుమారు 3.50 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉందని తెలిపారు. ఇప్పటికే 20 యూనిట్లు కార్యకలాపాలు ప్రారంభించగా, వాటిలో 13 యూనిట్లు అల్ఫాన్సో, 7 యూనిట్లు తోతపూరి మామిడి ప్రాసెసింగ్ చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం మార్కెట్లో తోటపూరి మామిడి ధర కిలోకు రూ. 7 నుంచి రూ. 7.50 మధ్య కొనసాగుతోందన్నారు.

**తోతపూరి రైతులకు అండగా నిలుస్తాం: పరిశ్రమల ప్రతినిధులు :** తోతపూరి రైతులకు అండగా నిలుస్తామని పల్ప్ ప్రాసెసింగ్ పరిశ్రమల ప్రతినిధులు మంత్రికి హామీ ఇచ్చారు. ఈ ఏడాది ముందస్తుగానే కొనుగోలు ప్రణాళికలు రూపొందించామని, గత సంవత్సరం మాదిరిగా ఒకేసారి కొనుగోళ్లు జరగకుండా ఎక్కువ రోజులు కొనుగోలు ప్రక్రియ కొనసాగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతుల నుంచే నేరుగా పండ్లను సేకరించి, పండ్లు వృథా కాకుండా చూస్తామని చెప్పారు. స్థానిక మార్కెట్లో మామిడి ఉత్పత్తులకు డిమాండ్ పెంచేందుకు చర్యలు అవసరమని సూచించారు. గత రెండు మూడు సంవత్సరాలుగా మామిడి పల్ప్ పరిశ్రమ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. మామిడి జ్యూస్‌ల వినియోగాన్ని ప్రోత్సహించడంతో పాటు, తాజా మామిడి పండ్లకు కల్పిస్తున్న ప్రోత్సాహం తరహాలోనే మామిడి పల్ప్‌కు కూడా జాతీయ స్థాయిలో ప్రచారం కల్పించాలని సూచించారు. గత ఏడాది మార్కెట్ డిమాండ్‌ను మించి పల్ప్ ప్రాసెసింగ్ జరగడంతో ప్రస్తుతం భారీ నిల్వలు ఉన్నాయని తెలిపారు.

అయినప్పటికీ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సాధ్యమైనంత మేరకు కొనుగోళ్లు చేపట్టేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్, ఆహార శుద్ధి పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి, ఉద్యానవన శాఖ డైరెక్టర్, మార్కెటింగ్ శాఖ డైరెక్టర్, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈఓ, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లు, ఉద్యానవన శాఖ అధికారులు, మామిడి పల్ప్ ప్రాసెసర్లు, బాట్లింగ్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467